# విద్యార్థి వెలుగు

Volume III-Issue VII

July 2020

# EVANGELISM

## Sharing good news



# సౌవార్తీకరణ


అతిథి సంపాదకీయం

# ఫిషర్స్ ఆఫ్ మెన్



క్రీ.శ. 1930 సం॥లో భారతదేశం అల్లకల్లోలంగా ఉంది. మన జాతిపిత మహాత్మ గాంధీ తన సబరమతీ ఆశ్రమము నుండి బయలుదేరి 386 కి.మీ నడిచి గుజరాత్‌లోని దండి గ్రామ సముద్ర తీరాన, ఉప్పును చేతబట్టి "దీనితో (ఉప్పు) బ్రిటిష్ వారి సామ్రాజ్య పునాదులను కదిలిస్తున్నాను" అని అప్పటి ఉప్పు శాసనాన్ని లేక చట్టాన్ని దిక్కరించి, ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రారంభించి తిరుగుబాటు బావుటా (civil disobedience movement) ను ఎగరవేసాడు. బ్రిటిష్ వారు గాంధీతో సహా 60 వేల మందిని అరెస్టు చేసారు. ఎక్కడ చూచిన బంద్‌లు, హర్తాళ్ళు, అరెస్టులు, అరాచకం. సరిగ్గా, ఇలా రాజకీయ స్వాతంత్ర్య ఉద్యమము పెరుగుతున్న సమయంలో, క్రైస్తవ మతం రోజు రోజుకి మసకబారుతూ ఉంటే, సంఘాల్లో క్రైస్తవులు అంతర్గత, బహిరంగ సమస్యలను ఎదుర్కొంటున్నారు. మహాత్మా గాంధీ రాజకీయ, మత ప్రభావం, అతనికి పెరుగుతున్న ప్రజాదరణ కారణంగా అనేక మంది క్రైస్తవ నాయకులు, మిషనరీలు యేసు క్రీస్తును ఏకైక రక్షకుడిగా, ప్రభువుగా బహిరంగంగా ప్రకటించడానికి ఇష్టపడలేదు.

సువార్త ప్రకటనకు ప్రతికూలంగా ఉన్న ఆ రోజులలో దేవుడు 'మనుష్యులను పట్టే జాలరి'ని లేపాడు. ఆయనే బ్రదర్ భక్తసింగ్. సాధారణ సేవకుడిగా మానవ బలహీనతలు, పరిమితులు ఉన్నప్పటికీ, దేవుడు తన ద్వారా అసాధారణమైన పనులు చేయించాడు. బ్రదర్ భక్తసింగ్ తన పరిచర్యను సువార్తికుడిగా, కాపరిగా, ప్రార్థనాపరుడిగా, ప్రతి విషయంలో దేవుని చిత్తాన్ని తెలుసుకుని, దాన్ని నెరవేర్చే వ్యక్తిగా ఉంటూ క్రమక్రమంగా భారతదేశాన్ని, ప్రపంచాన్ని ప్రభావితం చేసి విశ్వాసుల్లో గొప్ప ఉజ్జీవాన్ని తీసుకువచ్చాడు. "నా వెంబడి రండి, నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులనుగా చేసెదను" (మార్కు 1:17) అన్న యేసు ప్రభువు మాటలకు లోబడి అనేకులను ప్రభువు కొరకు సంపాదించారు.




1930లలో మాదిరిగానే, ఇప్పుడు కూడా కరోనా క్రైసిస్ కారణంగా బహిరంగంగా సువార్తను ప్రకటించలేకపోతున్నామన్నది వాస్తవం. భవిష్యత్తు కూడా అగమ్యగోచరంగా ఉంది. అయితే బహిరంగ సభలకు, క్యాంపులకు విరామం ఇవ్వవచ్చేమో గానీ దేవుని ప్రేమను చూపించడానికి, సువార్త ప్రకటించడానికి విరామం ఇవ్వలేము. బ్రదర్ భక్తసింగ్‌లా దేవుని నడిపింపుతో, తృష్ణతో ఈ విపత్కర సమయంలోనే సువార్తను మరి ఎక్కువగా ప్రకటించాల్సిన ఆవశ్యకత ఉందని గ్రహిద్దాం.

సంక్షోభాలు, ప్రజలకు ప్రేమతో సేవ చేయడానికి (గాస్పల్ ఇన్ యాక్షన్), మృత్యు భయాన్ని తొలగించి నిరీక్షణను ఇచ్చే యేసు ప్రభువు గురించి పంచుకోవడానికి గొప్ప అవకాశాలు. సువార్త, అర్హతలేనివారికి, నిస్సహాయులకు, సమాధానం లేనివారికి దేవుడిచ్చే ఒక శుభవార్త. మానవుడు ఎదుర్కొనే ప్రతి సమస్యకు పరిష్కారం కూడా.

ఈ తరుణంలో ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను చేరుకోవడానికి దేవుడు మనకు ఇచ్చిన పరిచర్య ద్వారా గానీ, వ్యక్తిగతంగా గానీ సృజనాత్మక పద్ధతులలో, ఆన్‌లైన్ వనరులైన ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్ మరియు యూట్యూబ్‌ల ద్వారా సువార్తను పంచుకోవడం ప్రారంభిద్దాం. భక్తసింగ్ గారి లాగా మనం కూడా దేవునికి పూర్తిగా లోబడి, మనుష్యులను పట్టే జాలరులుగా ఉందాం. దేవుడు అట్టి కృపను మనకు అనుగ్రహించును గాక. ఆమెన్!

– కె. జాన్ భూషణం

**July 2020**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

| | |
|---|---|
| క్యాంపస్ లైఫ్ | 4 |
| EVANGELISM | 7 |
| రక్షణ సిద్ధాంతం | 11 |
| దేవుని రాజదండమును కలిగిన గోత్రకర్త | 14 |
| డాక్టర్ బిల్లీ గ్రాహం | 17 |
| కరోనా కాలానికి కావాల్సిన సువార్త | 26 |
| పడ్డవాడు చెడ్డవాడు కాదులే! | 29 |
| కరోనా కల్లోలంలో దేవుని సంకల్పం | 31 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:**35233350086**
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing amount to Ph. 7386598974/ 8074042465.

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 7386598974/ 8074042465.

**Note:** This account is only for VV & Literature purchases

Themes for
**Aug'20 : Freedom** - స్వాతంత్ర్యం
**Sep'20 : First Love** - తొలి ప్రేమ

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**





ముఖచిత్ర కథనం

# క్యాంపస్ లైఫ్

సాంకేతికతకు పెద్దపీట వేసే దశాబ్దంలో మనము ఉన్నాము, రెండు మూడు సంవత్సరాల క్రితం మా కళాశాల ప్రాంగణములో ఫ్రీ వైఫై నెట్‌వర్క్ ఉంది అని గొప్పగా చెప్పుకునేవారు. జియో నెట్‌వర్క్ పుణ్యమా అని ప్రతి ఒక్క విద్యార్థి చేతిలో ఒక స్మార్ట్ ఫోన్, ఒక టచ్‌తో ఈ ప్రపంచాన్ని సులువుగా శోధన చేసే వెసులుబాటు వచ్చేసింది. కాబట్టి ప్రతి ఒక్కరు దాదాపుగా సగటున మూడు నుండి ఆరు గంటలు స్మార్ట్ లోకంలోనే విహరిస్తున్నారు. వెచ్చించే ఈ సమయంలో ఉపయోగపడే దానిమీద కంటే సోషల్ నెట్‌వర్క్ ఫేస్‌బుక్, వాట్సాప్, టిక్ టాక్, ముఖ్యంగా ఈ కోవిడ్-19 సమయంలో ఎక్కువగా జూమ్ యాప్ లోనే గడిపేస్తున్నారు. ఇంకా రోజులో మిగిలిన సమయం క్లాసెస్ తర్వాత గేట్ కోచింగ్‌తో ఎంతో బిజీ లైఫ్‌ను గడిపేస్తుంది ఇప్పటి విద్యార్థి లోకం.

తోటివారితో సంబంధం లేకుండా, అసలు నాకు వారితో ఏమీ పని లేదు అన్నట్లు జీవితం నడిపిస్తున్నారు! అందుకే ఇప్పటి వారిని ' సెల్ఫీ' జనరేషన్ అంటున్నారు. 'టిక్‌టాకర్' అని 'యూట్యూబర్' అని క్రేజీ టైటిల్స్‌తో పిలిపించు కుంటున్నారు ఇప్పటి కళాశాల విద్యార్థులు. ఎంత ఎక్కువ మంది ఫాలోవర్స్ ఉంటే, ఎన్ని ఎక్కువ లైక్స్ వస్తే అంత గొప్ప! అంత పాపులర్ అవుతూ ఒక్క రాత్రిలోనే స్టార్స్ అవ్వాలని తహతహ లాడుతున్నారు. ఇదంతా కాయిన్‌కి ఒకవైపు మాత్రమే! ఎంతో ఈజీగా, హ్యాపీగా ఉన్నట్లు కనిపిస్తున్నా వీరే ఒక్క రాత్రి తిరిగేసరికి ఆత్మహత్య చేసుకున్నట్లు వార్తల్లో కనిపిస్తున్నారు, అందుకు మొన్ననే జరిగిన ఒక సినీ తార, అదేవిధంగా టిక్‌టాక్ తార ఆత్మహత్యలు ఒక ఉదాహరణ. ఎన్నో విషయాలలో బిజీగా ఉన్నా, ప్రపంచమంతా అరచేతిలో కనిపిస్తున్నా ఒంటరితనంలో మగ్గిపోతున్నారు ఇప్పటి కళాశాల విద్యార్థులు.

అలాగే ఒక విశ్వాసిగా అదే కళాశాలలో ఉన్న మనము కూడా చాలా బిజీగా ఆయా విషయాలతో కనిపిస్తున్నాము, తోటి విశ్వాసులతోనే ఎప్పుడూ సమయం గడపడం, విశ్వాసులంత ఒకే రూమ్‌లో ఉండడం, ప్రార్థన కూడిక, ఫెలోషిప్ మీటింగ్, కమిటీ మీటింగ్ అని, లేకపోతే ఏదో ఒక ఓపెన్ హెూమ్ లేక ఓపెన్ రూమ్ విజిటింగ్ అని ఇంకా ఏవేవో పనులతో, స్మార్ట్ ఫోన్స్‌తో ఎక్కువ సమయం గడిపేస్తున్నారు. అలా చూస్తూ ఉండగానే కళాశాల నుండి చదువు ముగించుకుని బయట పడుతున్నారు. చాలాసార్లు ఒక అవిశ్వాసితో కలవడం రూమ్ మేట్‌గా ఉండడం పెద్ద ఇబ్బందిగా అదేదో పాపములో పడిపోయినట్లు వారికి దూరంగా ఉంటారు.

కానీ ఒకసారి అపొస్తలుడైన పౌలు గారు తన తోటి యూదుల గురించి ఎలాంటి భారము కలిగివున్నాడో రోమా 9:1-3 లో వ్యక్తపరిచాడు. “నాకు బహు దుఃఖమును, నా హృదయములో మానని వేదనయు కలవు. క్రీస్తునందు నిజమే చెప్పుచున్నాను, అబద్ధమాడుట లేదు. పరిశుద్ధాత్మ యందు నా మనస్సాక్షి నాతోకూడ సాక్ష్యమిచ్చుచున్నది. సాధ్యమైనయెడల, దేహసంబంధులైన నా సహోదరుల కొరకు నేను క్రీస్తునుండి వేరై శాపగ్రస్తుడనై యుండ

గోరుదును". మరి మన కళాశాలలో మనతోపాటు చదువుకుంటున్న మన ప్రక్కనే కూర్చున్న తోటి వారి గురించి నేను ఎలాంటి భారము కలిగి ఉన్నాను అన్నది ఒకసారి గమనించాలి. పౌలు గారి మాటల్లో తన వారు రక్షణలోకి రావాలి అని ఎంతో వేదన కనిపిస్తుంది, మరి విశ్వాస విద్యార్థీ నీ ఆలోచన ఏమిటి? ఎలాంటి భారము కలిగి వారి గురించి ప్రార్థిస్తున్నావు? ఎలా ప్రయాస పడుతున్నావు అనేది ముఖ్యం. చాలా మందికి కళాశాల నుండి బయటికి వచ్చే సమయంలో భారము వస్తుంది కానీ అప్పటికే సమయం ఎంతో వృధా చేశాము అనేది అర్థం అవుతుంది. అయితే చాలా ఆలస్యం అయ్యినట్లే!

## క్యాంపస్ కనెక్టివిటీ

విశ్వాసికి కళాశాలలో ఉన్నంతవరకూ దేవుడు ముఖ్యంగా రెండు పనులు అప్పగించారు. మొదటిది చక్కగా చదువుకోవడం అదే సమయంలో తన తోటి వారికి సువార్తను అందించడం. విచారించదగ్గ విషయం ఏమిటంటే చాలా సమయాల్లో విశ్వాసి పై రెండింటిని తప్పిపోతున్నాడు. మన తోటి విద్యార్థికి సువార్త చెప్పాలి అంటే మొదటిగా అతనితో మంచి సంబంధం కలిగి ఉండాలి, దేవుని ప్రేమ అతనికి రుచి చూపించాలి, మన జీవన విధానము ద్వారా సువార్త సువాసన వారికి చేరే విధంగా బాధ్యతాయుతంగా మసలుకోవాలి.

చాలాసార్లు అసలు ఈ క్యాంపస్‌కు, ఈ మనుషులకు నాకు సంబంధం లేదు, నాది అంతా పరలోకమునకు సంబంధించినది అన్నట్లు కనీసం పక్కవారిని పలకరించడం కూడా మానేసి వారిని పట్టించుకోము. కళాశాలలో ఏదైనా న్యాయబద్ధమైన సమస్య ఉన్నప్పుడు (ఉదా॥ మెస్ సమస్య) అందరు విద్యార్థులూ దాని గురించి పోరాడుతుంటే మనము అసలు ఈ సమస్య నాది కాదు, నాకు సంబంధం లేదు దాంట్లో ఇన్వాల్వ్ అయితే అది పెద్ద పాపం లాగా చూస్తాం. కానీ ఒకటి గుర్తు పెట్టుకోవాలి అవిశ్వాసులైన విద్యార్థులు మనలని గమనిస్తున్నారని మనం స్పందించే విధానం తప్పకుండా వారిని దేవుని యొద్దకు నడిపించే విషయంలో దోహదపడుతుంది అని మర్చిపోతాం.

ఏదైనా ఒక రోజు మనము గాస్పెల్ ప్రోగ్రాం పెట్టి వారిని పిలవడానికి వెళ్లినప్పుడు వారిలో ఒకరిగా మనలను వారు చూడకపోతే, వారు రావడానికి ఇష్టపడరు. కాబట్టి మన తోటి వారితో నెట్వర్కింగ్ అనేది చాలా అవసరం అని గుర్తు పెట్టుకోవాలి. విలువలతో రాజీపడకుండానే మంచి సంబంధాలు కలిగి ఉండటం ప్రతీ విశ్వాసికి అవసరం అదే మన తోటి విద్యార్థులను మన వద్దకు నడిపిస్తుంది. వారే వచ్చి మనలను నీ ఆనందదాయకమైన జీవిత రహస్యం ఏమిటి అని అడిగేలా చేస్తుంది, తద్వారా సువార్తను వారికి పంచుకునే అవకాశాన్ని ఇస్తుంది, వారు భయంకరమైన పరిస్థితుల్లో వెళ్తున్నప్పుడు మన వద్ద సమాధానం దొరుకుతుంది అనే భావన కనిపించేలా మన కనెక్టివిటీ ఉండాలి. జీవితంలో పతనం చెందుతున్నప్పుడు ఒక విశ్వాసి కాకపోతే ఇంకెవరు సొల్యూషన్ చూపిస్తారు?



## క్యాంపస్ రైట్స్

పరిస్థితులకు తగిన విధంగా తనను తాను మలచుకొని సువార్తను ముందుకు తీసుకెళ్లడంలో పౌలు గారే గొప్ప మాదిరి. చాలాసార్లు తన హక్కులను (అపో.కా 16:37–38; 22:25–28) ఉపయోగించుకొని చాకచక్యంగా ఎంతో వివేకంతో ప్రకటించారు. మనము సువార్తను క్యాంపస్‌లో చెప్పాలంటే చాలా భయపడతాం, కానీ వేరే పండగలకు అనుమతి ఇస్తున్న యాజమాన్యం, ఒక క్రైస్తవునికి అవకాశం ఎందుకు ఇవ్వరు అని నిలబడి ధైర్యంగా అడుగులు ముందుకు వేసే విశ్వాసులు ఈ రోజుల్లో అసలు కనబడుట లేదు. ఇది చాలా బాధాకరం! ఇది మన హక్కు అన్నది మర్చిపోతున్నారు.

కానీ సమస్యను సరిగ్గా యాజమాన్యం ముందుకు తీసుకు వెళ్తే తప్పకుండా వారు స్పందిస్తారు అని కూకట్‌పల్లి జెయన్‌టియు క్యాంపస్‌లో చూస్తున్నాము, ఒక విద్యార్థి తీసుకున్న చొరవ ఇప్పుడు చక్కగా బైబిల్ స్టడీ పెట్టుకోడానికి, ఈస్టర్, గుడ్ ఫ్రైడే, అదేవిధంగా క్రిస్మస్‌ను అధికారకంగా జరుపుకోవడానికి నాంది పలికింది. మన హక్కులను సరిగ్గా అందిపుచ్చుకొని సువార్తను చక్కగా ముందుకు తీసుకు వెళ్ళవలసిన బాధ్యత విశ్వాస విద్యార్థిపై ఉంది. అదే తర్వాత తరానికి మంచి మాదిరి, మరియు వారి పరిచర్యకు ఆటంకం లేకుండా చేస్తుంది అని మర్చిపోకూడదు.

## క్యాంపస్ క్లస్టర్స్

యుఇయస్ఐ పరిచర్యలో ఎప్పుడు కూడా సామూహిక సమావేశాల కంటే చిన్న చిన్న గుంపులకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. విశ్వాస విద్యార్థులుగా ఇబియస్‌ను అసలు నిర్లక్ష్యం చేయకూడదు. ఒక ముగ్గురు నలుగురు ఆసక్తి ఉన్న స్టూడెంట్స్‌తో పెద్ద శ్రమ లేకుండా సెల్‌ను నడిపించవచ్చు. విచారకరమైన విషయమేమిటంటే ఎంత పెద్ద కళాశాలలోనైనా ఒకటి లేదా రెండు ఇబియస్ సెల్స్‌తో సంతృప్తి పొందుతున్నాం కానీ ప్రతి హాస్టల్లో ప్రతి ఫ్లోర్‌కి కనీసం ఒక ఇబియస్ అన్నా ఉండేటట్లు

"నేను హాస్టల్ లో ఉన్నప్పుడు సీనియర్స్ ప్రతిరోజు రాత్రి హాస్టల్ టెర్రస్ మీద ప్రార్ధన కోసం మమ్మల్ని తీసుకువెళ్లి మా క్లాస్మేట్స్ గురించి పేరుపేరునా ప్రార్థన చేయడం నేర్పించారు. ఆశ్చర్యమేమిటంటే నేను కాలేజ్ నుంచి బయటకు వచ్చే టైంకి మా క్లాస్‌లో ఉన్న 40 మంది స్టూడెంట్స్ ఏదో ఒక టైంలో నా దగ్గరికి వచ్చి దేవుని గురించి తెలుసు కోవడానికి ప్రయత్నించారు.

ప్రార్థించి పని చేయడం ఎంతో అవసరం. ప్రతి విశ్వాస విద్యార్థి ఒక ఇబియస్ సెల్‌ను సొంతం చేసుకుని తన ఫ్రెండ్స్‌ని జూనియర్స్‌ని దేవుని యొద్దకు నడిపించాలి అని లక్ష్యం పెట్టుకొని పని చేయాలి.

సువార్త గురించి సిగ్గుపడే విశ్వాసులు కూడా చాలామంది ఈ రోజుల్లో కనిపిస్తున్నారు. తోటివారిని, జూనియర్స్‌ను ఏదైనా గాస్పల్ ఈవెనింగ్‌కు పిలవాలి అంటే ఏమనుకుంటారో అని సిగ్గుగా భావిసున్నారు, పౌలు గారు ఎఫెసీయులకు రాసినట్లు సిలువను గూర్చిన వార్త మనకు శక్తి లాగా ఉండాలి గాని సిగ్గుగా ఉండకూడదు. లేకపోతే దేవుడు పరలోక రాజ్యంలో మనుషులను బట్టి సిగ్గు పడతాడు అని మరువకూడదు.

## క్యాంపస్ ఛేంజ్ మేకర్స్

ఇప్పటి విద్యార్థులు ఎక్కువగా ఎవరితో కలవరు, ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు, అలాంటి వారిని దేవుని యొద్దకు నడిపించడానికి వ్యక్తిగత సువార్త ఎంత గొప్ప పాత్ర పోషిస్తుందో మర్చిపోలేము. అలాంటి వారిని గమనించి, రోజూ వారి గురించి ప్రార్థన చేయాలి మరియు వారిని కలవడానికి సమయాన్ని వెచ్చించాలి. ఇంకా చెప్పాలంటే ప్రతి ఒక్కరి గురించి పేరుపేరునా ప్రతి దినం ప్రార్థన చేయడం ఎంతో అవసరం, ఇలా చేస్తే క్యాంపస్ నుంచి బయటికి వచ్చేలోపు ప్రతి ఒక్కరి తోటి విద్యార్థులు ఏదో ఒక సమయంలో మన వద్దకు వచ్చి తప్పకుండా సువార్త గురించి వినడానికి ఆసక్తి చూపుతారు.



## క్యాంపస్ గురూస్

ఈ రోజుల్లో ప్రతి కళాశాలలో విశ్వాసులైన లెక్చరర్స్, ప్రొఫెసర్స్ ఉన్నారు. వారిని సంప్రదించి వారి సహాయాన్ని తీసుకోవడం ఎంతో అవసరం. వారి సలహాలు, సహాయంతో సువార్తను మరి ఎక్కువగా క్యాంపస్‌లో అందించవచ్చు. విశ్వాస విద్యార్థులుగా మనము ముందుంటే వారు తప్పకుండా వెన్నెముకగా ఉండి నడిపిస్తారు, అధికారికంగా అనుమతి తీసుకునేటప్పుడు వారి పాత్ర చాలానే ఉంటుంది, అదేవిధంగా సీనియర్ స్టూడెంట్స్ పాత్ర కూడా ఎంతో ఉంటుంది. ఉదా॥ నేను హాస్టల్‌లో ఉన్నప్పుడు సీనియర్స్ ప్రతిరోజు రాత్రి హాస్టల్ టెర్రస్ మీద ప్రార్థన కోసం మమ్మల్ని తీసుకువెళ్లి మా తోటి విద్యార్థుల గురించి పేరుపేరునా ప్రార్థన చేయడం నేర్పించారు. ఆశ్చర్యమేమిటంటే నేను కాలేజ్ నుంచి బయటకు వచ్చే సరికి మా తరగతిలో ఉన్న 40 మంది స్టూడెంట్స్ ఏదో ఒక సమయంలో నా దగ్గరికి వచ్చి దేవుని గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించారు.

## ముగింపు

చివరిగా కళాశాలలో చదువుతున్న ప్రతి విశ్వాసి దేవుడు ఇచ్చినటువంటి బాధ్యతల్లో మొదటిది చదువు కోవడం, దానితోపాటు మిగిలిన స్టూడెంట్స్ అందరికీ దేవుని పరిచయం చేసే అవకాశం, దీనిని ఎవరూ పోగొట్టు కోకూడదు! కళాశాలలో సువార్త అందించడానికి ఎన్నో అవకాశాలు వస్తూ ఉంటాయి. వాటిల్లో వ్యక్తిగత సువార్తీకరణ, బైబిల్ స్టడీ, ఫ్రెషర్స్ వెల్కమ్ పార్టీ, సైంటిఫిక్ టాక్స్ మొదలగునవి. వాటిని జాగ్రత్తగా ఉపయోగించుకొని దేవుని పరిచయం చేయడం ఎంతో భాగ్యం. పౌలు గారు చెప్పినట్లుగా బ్రతుకుట క్రీస్తే అనే నినాదంతో విద్యార్థి జీవితాన్ని కొనసాగించాలి అని ఆశిస్తూ ప్రార్థిస్తూ...

"కళాశాలలో తోటి విద్యార్థికి క్రీస్తుని పరిచయం చేయటం కంటే గొప్ప మేలు ఇంకేముంది!!!"

– దాసరి అనిల్ కుమార్,
హైదరాబాద్



వాక్యానుసారం

# Evangelism

- **Medikonda Krishnaiah**
Former Staff worker, UESI
and Founder-Director, Partnership India.

## A.The urgent need for Evangelism

During these days, people are living with so much of fear and sorrow. Covid 19 pandemic has caused much difficulty and uncertainty to the normal life in the world. As lakhs of people are getting affected by the virus and lakhs are dying, the present situation has shaken all the areas of life.



When we think of the university and college students, they are not exempted but much more got affected. For about three months the universities, colleges and hostels have been closed.

Their regular education and normal lives have been terribly hindered. They are living with so much of confusion and discouragement. Their ambitions and longings for further studies and future prospects are uncertain. They are mentally and emotionally depressed and disturbed. They are looking for love, care, comfort, counsel and guidance. This situation among college students should draw the attention of UESI members as it is throwing a great challenge.

When Paul saw the need among his people, he said, "… I have great sorrow and an unceasing anguish ..." (Rom 9:2). When Jesus saw the crowds, "He had compassion on them…" (Mt 9:36) Dear brother and sister how do you feel as you see the distressed community of college students during these days? Does it matter to you?

## B.The calling and role of UESI

When we think of the eternal plan of the salvation and the global mission of God, God's people are commanded to involve in evangelism. The church and the believers are sandwiched between the needs of the people (college students) and the supreme command of the risen Lord

The vision and mission of UESI is evangelism among college students.


Jesus Christ to involve in evangelism (Mt 28:18-20). As committed members of the UESI, we need to understand our role and responsibility in terms of evangelism among college students.

The vision and mission of UESI is evangelism among college students. The mission statement says, "UESI seeks to evangelize post-matric students in India, nurture them as disciples of the Lord Jesus Christ, that they may serve the church and the society". The first aim of UESI is, "To present the claims of Christ so that other students may come to a personal experience of Jesus Christ as the Savior, Lord and God, through the new birth."

The former General Secretary of UESI Rev.P.T Chanda Pilla said, "The cutting edge of UESI is evangelism." If there is no effective evangelism by the members of UESI, there is no purpose for its existence. As we look at the vision, mission, the role and the ministry of UESI, it is a great task. It is connected to the glory of God, his eternal plan and the eternal Kingdom of God. It is also connected to the eternity of generations of the millions of college students.

Therefore, the members of UESI need to take their role and calling seriously and act on it. This demands UESI members to develop **a wider vision, a larger heart and deeper commitment for the evangelism.**

Once, the former IFES General Secretary, Mr. Lindsay Brown presented to the UESI staff workers in Bangalore, a triangular focus of student ministry. I feel that triangular focus is important to build a quality student ministry. In our fellowship, we need to have some people who can emphasise on the vision and the missions. At the same time, some of us need to emphasise on the history of UESI and some who can emphasise on the distinctives and core values. This will help to have a balanced focus in the ministry.




***1.Vision on the top* - to focus on the target group** (Reaching college students through evangelism)

***2.History on one side* - to learn from the past** (How our fore fathers lived and built the ministry)

***3.Distinctives or core values on the other side* - to know the quality of life and the ministry** (How our present life and the ministry is going on) This needs to be done from time to time to maintain quality and relationships in the ministry.

## C.The Power of the Gospel

### 1.Author of the gospel is the Triune God

"Before the world was, the Triune God formed a plan of salvation to be executed in its several reciprocally distributed parts by the Father as Sender and Principal, by the Son as

Sent, Mediator, and by the Holy Spirit as Sent and Applier." (R.B.Kuiper- "God Centered Evangelism") God the Father is the author of evangelism.He conceived evangelism in the eternity and executed by the Triune God, with the full cooperation and the unity of the Son and the Holy Spirit for the redemption of mankind - (Eph 1:3-7, 1 Pet 1:2-5)

**2.The greatest love of God - John 3:16**

**"**For God so loved the world, that He gave His only begotten Son, that whosoever believes in Him should not perish but have everlasting life." This great verse of the Scripture has given us a good reason and base for the heart of evangelism. R.B.Kuiper, divided the love of God in the following four kinds of love. This will help us know the depth of God's love for evangelism: a) Sovereign love. b) Sacrificial love. c) Saving love. d) Universal love. The explanation of each point will give us more insight for evangelism.

**3.The great Commission and the Universal Gospel - Mt 28:18-20**

The great Commission of the risen Lord provided an unimaginable power for evangelism. The following six points help us to know the power of the gospel in evangelism:

a)Universal God b)Universal authority c)Universal Command d)Universal gospel e)The scope to reach all peoples of all nations and making disciples f) All time promise - the presence of God in evangelism.

## D.The Meaning of Evangelism

➢The following three Greek words will help us to understand the meaning of the gospel:

***1.Evangel*** = Gospel - good news - Jesus preached the good news - Mk 1:15

***2.Kerusso*** = " Herald (As a public announcer), especially divine truth (the Gospel); preach, proclaim, publish".

Proclaim-John the Baptist proclaimed the good news - Mt 3:1-2

***3.Martus*** = A witness - After meeting Jesus Andrew went and witnessed to Peter - Jn 1:40-42

➢Therefore, evangelism is talking about the Kingdom of God (Jesus Christ) - the good news. It is also a personal relationship with the Lord Jesus Christ like Andrew witnessing to Peter. It is proclaiming the good news of Jesus Christ with authority like John the Baptist.

**Two famous quotations on evangelism:**

1.To evangelize is to present Christ Jesus in the power of the Holy Spirit that men shall come to put their trust in God through Him, to accept Him as their Savior, and serve Him as their Lord in the fellowship of Church." (Archbishop of Canter bury's committee)

2."A concentrated effort to confront the unbeliever with the truth and claims of Christ so as to challenge and lead him into repentance towards God and faith in our Lord Jesus Christ, and thus into the fellowship of His Church as a mature and reproducing d isciple." (Lewis Drummond)

## E.The Purpose of Evangelism

**Fundamental principles for Evangelism..**

1.The supreme object of the evangelism is to glorify God.

2.The only power that can save souls is the work of the Holy Spirit, not our own strength.

3.The one and only medium through which the Holy Spirit works in and through the Scriptures. Therefore, we "reason out the scriptures" like Paul did.

4.These preceding principles give us the true motivation for evangelism – a zeal for God and a love for others.

5.There is a constant danger of heresy through a false zeal and employment of unscriptural methods.

("The presentation of the Gospel" by Martin Lloyd Jones - London, Inter - varsity Fellowship. 1994)

## The Biblical basis and purpose for Evangelism.

1.The first and foremost reason for evangelism is to glorify God. (Jn 17:1-5) In His Priestly prayer Jesus said, "I have brought you glory on earth by finishing the work you gave me to do."

2.Evangelism starts with God. It is God's heart's concern for the perishing people. (Is 6:8) Prophet Isiah heard the cry of God and committed, "Here am I, send me." It was also Christ's compassion and love for the crowds of people. "When Jesus Christ saw the crowds, He had compassion on them …" (Mt 9:36)

3.The call of Jesus Christ "Follow me ... I will make you Fishers of men. (Mt 4:19, 20)

Also the Lord said "…I chose you and appointed you to go and bear fruit." (Jn15: 16). The lives of the believers are appointed to bear fruit by leading others to the Lord in evangelism.

4.The command of the Risen Lord Jesus Christ demands us to go, to preach the gospel and make the disciples (Mathew 28: 18 – 20) There are two aspects of evangelism –

a) Going and preaching the gospel.
b)Follow-up and building the disciples.

5.The coming of the Holy Spirit and His power to witness for God (Acts 1:8). The Holy Spirit empowers us to be a witness for God in our home, work place and in the society to lead people to the Lord and build them.

6.The ministry of reconciliation is entrusted to the believers and they are appointed as ambassadors. (2 Cor 5:18:20) The death and resurrection of Christ brought peace and reconciliation by removing the enmity between God and man. It can be possible only through evangelism.

7.The believers are appointed as watchmen and they are accountable to God for the ignorant and perishing people (Ez 3:17-19). This demands us to prayerfully watch and work.

Believers need to feel responsible because we are debtors to preach the gospel to all types of people and lead them to the Lord

8.Paul said I am a debtor to the Greeks and Barbarians in terms of preaching the gospel. (Rom 1:14-16). Believers need to feel responsible because we are debtors to preach the gospel to all types of people and lead them to the Lord – it is an obligation to every believer.

9.The people are dead in their sins and trespasses and are totally lost (Eph 2: 1, Lk 19:10) They do not know that there is an eternal punishment waiting for them. (Rev 21:8)

10.The Second Coming of the Lord Jesus Christ and the awaiting judgment. (Rev 1:7, 2:15-20) As we prepare for the Coming of the Lord, we also need to help our unbelieving friends and relatives to prepare for this final judgment.

*(to be continued ...)*





# రక్షణ సిద్ధాంతం

గొప్ప శాస్త్రవేత్త అయిన బ్లేజ్ పాస్కల్ తాను ప్రమాదంలో పడకముందు మానవునికి 'శాస్త్రం' ప్రామాణికం, అత్యవసరం అన్నాడు. తాను ఒకనాడు ప్రమాదంలో చిక్కుకున్నప్పుడు ఒక వ్యక్తి ద్వారా ప్రమాదంలో నుంచి రక్షింపబడిన తరువాత మానవునికి అవసరం 'శాస్త్రం' కాదు 'రక్షకుడు' అని ప్రకటించాడు. అలాగుననే మనిషి తాను ప్రమాదంలో ఉన్నానని గుర్తించినప్పుడే రక్షణను, రక్షకుని అవసరతను ఆలోచిస్తాడు.

ఈ రోజు మానవుడు ఉన్న ప్రమాదాలలో చాలా భయంకరమైనవి జూదం, రోగం, వ్యభిచారం, డ్రగ్స్, వీటన్నింటి కంటే అతిప్రమాదకరమైనది తన 'మనస్సు'ను అదుపు చేసుకోలేకపోవడం, ఏదైతే చేయాలనుకుంటున్నాడో దానిని చేయలేని స్వభావం కలిగి ఉన్నాడు. దీన్నే చెడు స్వభావం (ఆత్మీయ భాషలో 'పాపం') అంటున్నాము. దేనికైనా పరిష్కారం, జవాబు దొరుకుతుంది. కానీ, మనిషి ఈ పాపం నుండి కాపాడుకునేదెలా?

నా కన్నులు ఆశించిన వాటిలో దేనిని అవి చూడకుండ నేను అభ్యంతరము చేయలేదు... నా హృదయమును నిర్బంధింపలేదు (ప్రసంగి 2:10).

### రక్షణ 'అనగా'

మానవుని పాపం ప్రమాదమని గుర్తించినప్పుడు తాను రక్షణ కోరుకోవడం నిజమైన గొప్ప భాగ్యమే. అసలు రక్షణను మనము నిర్వచించాలంటే ముందుగా మనిషి తనలోని నిర్మాణం గురించి ఆలోచించాలి. మానవుడు 3 భాగాలతో నిర్మించబడ్డాడు అని విశ్వసించాలి. ఆది 2:5- 7 ప్రకారం మానవుడు శరీరం, ప్రాణం, జీవాత్మల కలయిక నిర్మాణమే మనిషి. కావున దీనిని అర్థం చేసుకోవడం చాలా ప్రాముఖ్యం. ఆది మానవుడు దేవుని ఆజ్ఞ మీరగా దాని వలన మానవుని ఆత్మ జీవమును కోల్పోయి మరణం అనే ప్రమాదంలో పడిపోయాడు (రోమా 3:23). కావున రక్షణ అనగా:

"పాపం నుండి మరియు పాపపు శిక్ష నుండి తప్పించబడుట"

- పాప ఫలితమైన మరణం నుండి జీవాత్మను కాపాడుకోవడం.
- తన్ను తాను కాపాడుకోలేని స్థితిలో ఉన్నప్పుడు ఎదుటివారి నుండి పొందే సహాయం 'రక్షణ' (రోమా 6:23).
- Greek Word: Soteria = sozo = save, rescue, deliver.
- Similar Words: redemption, deliverance, saving, help.

### రక్షణ 'ఆవశ్యకత'

మనిషి మనుగడలో నెమ్మదిగాను, తృప్తిగాను, సమాధానముగాను జీవించాలంటే పాపం నుండి విడుదల పొందడం, రక్షణ కోరుకోవడం చాలా అవసరం. పాపం వలన మానవునికి దేవునితో తెగిపోయిన సంబంధాన్ని తిరిగి నిర్మించుకోవాలి. జీవితం యొక్క పరమార్థాన్ని తెలుసుకొని నిరీక్షణాయుతమైన జీవితం జీవించాలంటే రక్షణ/రక్షకుడు అవశ్యం (మత్తయి 9:12-13).

### రక్షణ 'అభిప్రాయాలు'

రక్షణ అనగా సరళభాషలో అనువదిస్తే 'మనశ్శాంతి' అనవచ్చును. వివిధ మతపరమైన అభిప్రాయాలు.

#### హైందవులు

- పుణ్య కార్యాలు, పుణ్య స్నానాలు, పుణ్య క్షేత్రాలు, దానధర్మాలు చేయడం వలన రక్షణ దొరుకుతుంది

#### మహమ్మదీయులు

- 1. దేవుడు ఒక్కడే, ప్రవక్త ఒక్కడే
  2. రోజుకు 5 సార్లు ప్రార్థించుట వలన
  3. పేదలకు సహాయంచేయడం వలన
  4. ఉపవాస మాసం
  5. హజ్ (పుణ్య క్షేత్రం) దర్శించుటవలన
- జిహాద్, దేవునికోసం మరణించడం.

**యూదులు**

- ధర్మశాస్త్రము పాటించడం ద్వారా

  (ధర్మశాస్త్ర సంబంధ క్రియలమూలముగ ఏ శరీరియు నీతిమంతుడుగా తీర్చబడడు (గలతి 2:16).

**నామకార్థ క్రైస్తవులు**

- క్రైస్తవ కుటుంబంలో పుట్టడం వలన, సంఘ సభ్యత్వం కలిగి ఉండడం, బాప్తిస్మము తీసుకుంటే చాలును, విధేయత (త్రికరణ శుద్ధి/మంచితనాన్ని బట్టి), దశమభాగం ఇచ్చుట వలన, ఉపవాసమును బట్టి

**రక్షణకు 'ఆధారం'**

బైబిలు చెప్పునదేమిటంటే..

యేసయ్య నామము ద్వారా రక్షింపబడతాము (అపో.కా 4:12)

యేసుక్రీస్తు రక్తము ద్వారా (రోమా 5:9)

యేసయ్య కృప ద్వారా (ఎఫెసీ 2:8)

'కృప' అనగా అర్హత లేకుండా అనుగ్రహింపబడేది.

- ఈ లోకంలో యేసుక్రీస్తు మాత్రమే పాపులను రక్షించుటకు వచ్చానని చెప్పాడు (లూకా 19:10, 1 తిమోతి 1:15).
- యేసుక్రీస్తు ప్రభువు మాత్రమే రక్షణకు ఆధారము (హెబ్రీ 9:16-22)
- యేసు క్రీస్తే మార్గము (యోహాను 14:6)

  మధ్యవర్తి (1 తిమోతి 2 :5)
- రక్షించుటకు సమర్థుడు (హెబ్రీ 7:25)
- యేసయ్య మాత్రమే రక్షణకు ఆధారము (కోలస్సి 2: 13-15)



*Christ is the only mediator available to us whether we are rich or poor, male or female, king or servant - John Calvin.*

**విశ్వాసం:** హెబ్రీ 11:1 ప్రకారం, యేసుక్రీస్తు సిలువ రక్తం ద్వారా, పాపక్షమాపణ జరిగిందని, పునరుత్థానం ద్వారా నిత్యజీవం ఉన్నదని విశ్వసించుటను బట్టి మన జీవిత నడవడికలో మార్పును కల్గిఉండుట.

- అసలు యేసుక్రీస్తు ఎవరు విశ్వసించుటకు అని ఆలోచిస్తే

**పుట్టుక:** పాపరహితమైన జన్మ (లూకా 1:31-35)

**జీవితం:** ప్రేమ, దయ, జ్ఞానం,మానవత్వం గలవాడు, పాపం లేని జీవితం (యోహా 8:46; 13:1; 8:9; మత్తయి 27:24)

**మరణం మరియు పునరుత్థానం:**

యేసయ్య పాపాన్ని బట్టి మరణించలేదు (1 కొరింథీ 15:3,4), లేఖనాన్ని బట్టి మరణించాడు, లేఖనాన్ని బట్టి సమాధిచేయబడ్డాడు, లేఖనమును నెరవేర్చుటకు పునరుత్థానుడయ్యాడు (లూకా 23:5, 15, 23).

- మన విశ్వాసం మాత్రమే రక్షణను పొందగలిగింది అనుకోవడం పొరపాటే ఏలయనగా,

  మంచు మీద స్కేటింగ్ బాగా అనుభవమున్న వాళ్ళు ఎలాంటి అనుమానము లేకుండానే ఆడుతుంటారు. అనుభవంలేని వారు మాత్రము కొంత తడబాటుకు గురవుతుంటారు. ఇక్కడ విశ్వాసం పరిమాణం కాదు కానీ మంచు యొక్క మందమే ప్రధానం!
- నీవు దేనిపై నిలబడియున్నావో అదే నిన్ను కాపాడుతుంది.

**రక్షకుని 'కార్యము'**

మన అపరాధములచేత చచ్చినవారమై యుండగా, మన నిమిత్తము, మన మీద ఋణముగాను మనకు విరోధముగా నుండిన పత్రమును (నేరమును), మనకు అడ్డము లేకుండ మన అపరాధములన్నిటిని క్షమించి క్రీస్తు మేకులతో సిలువకు కొట్టబడి, చంపబడి, సమాధిలో పాతిపెట్టబడి, మూడవ దినమున మృత్యుంజయుడయ్యెను.

- మన అతిక్రమములను బట్టి అతడు గాయపరచబడెను (యెషయా 53:4-6).

**ప్రాయశ్చిత్తం (Propitiation)**

ప్రభువే తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను. ఎంతో అవమానమును, వేదనను, హేళనను, వ్యధను అనుభవించాడు.

- మన పాపములకు శాంతికరమైయున్నాడు (1 యోహా 2:2).
- మన పాపములకు ప్రాయశ్చిత్తమైయున్నాడు (1 యోహా 4:10).
- మన అపరాధముల నిమిత్తము క్రీస్తు అప్పగింపబడెను (రోమా 4:25).
- ఎవరూ తన స్వంత పాపములకోసం ప్రాయశ్చిత్తం చేసుకోలేరు (హెబ్రీ 9:13-14).

**బదులుగా/ప్రత్యామ్నాయం (Substitution In Our Place)**

దేవుని ప్రణాళికలను నెరవేర్చగలిగిన సామర్థ్యం మానవునికి లేదు. కాబట్టి మానవుని స్థానంలో, మానవునికి బదులుగా క్రీస్తు మరణించాడు (2 కొరింథీ 5:2).

- తన స్వంత పాపముల కోసము మానవుడు వెల చెల్లించలేని పాపశిక్షను క్రీస్తు మన స్థానంలో మరణించి మనకు రావాల్సిన శిక్షను తప్పించాడు (మత్తయి 5:38, యోహా 10:15).
- మన పాపము కోసము ఆయన పాపముగా చేయబడెను (2 కొరింథీ 5:21).
- అనీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు చంపబడెను. (1 పేతురు 3:18).
- మన తరుపున/బదులుగా/కొరకు

### క్రయధనం (Ransom)

- విలువపెట్టి కొనబడినవారు (1 కొరింథీ 6:20).
- రక్తం చిందించబడకుండ పాపక్షమాపణ కలుగదు (హెబ్రీ 9:22).
- అర్పణగాను, బలిగాను మనుష్యుల నిమిత్తము నియమింపబడెను (హెబ్రీ 5:1).
- నిత్య రక్షణకు కారకుడయ్యెను (హెబ్రీ 5:10).

### సమాధానపరచడం (Reconciliation)

- క్రీస్తు మరణము ద్వారా మనము ఇప్పుడు సమాధాన స్థితి పొందియున్నాము (రోమా 5:11).
- మన సమాధానార్థమైన శిక్ష క్రీస్తు మీద పడెను (యెషయా 53:5).
- దేవునికి, దూరమై, శత్రువులమై, ఎడబాటుగా జీవిస్తున్న మనిషిని తిరిగి సమాధానపర్చుకొనెను (2 కొరింథీ 5:19).

## రక్షణ – 'తప్పుడు బోధలు' (Wrong Principles)

### సోసీనియన్ సూత్రం

క్రీ.శ 16లో ఫాస్టస్ సోసినస్ ప్రతిపాదించాడు.

మనిషి నైతికంగా చెడిపోయాడు. కాబట్టి నైతికంగా ఎలా జీవించాలో తెలియజేయుటకు మాత్రమే మాదిరికరంగా ఉండుటకు క్రీస్తు పుట్టెను.

### నైతిక ప్రభావ సూత్రం

మానవ పాపం ఒక విధమైన రోగం లాంటిది. దీనిని సరిదిద్దటానికి యేసుక్రీస్తు వచ్చాడు. అంతేకానీ, పాపాల కోసం మరణించడానికి గానీ, పాపాలను తీసివేయుటకు గానీ క్రీస్తు రాలేదు అని నమ్మే సూత్రం.

### పరిహార సూత్రం

మానవులు సాతానుని స్వాధీనంలో ఉన్నారు. దానికి ఫలితంగా సాతాను క్రయధనాన్ని కోరాడు, క్రయధనాన్ని చెల్లించుట కొరకు మాత్రమే క్రీస్తు వచ్చాడు.

## రక్షణ పొందుటకు 'ఆటంకాలు'

- అవిశ్వాసం
- మన పాపముల తీవ్రతను అధికంగా ఊహించుకోవడం
- మన కుటుంబ నేపథ్యం
- లోకపు కోరికలు (మార్కు 10:22)

## రక్షణ 'ఫలితాలు'

- మరణంలో నుండి జీవంలోకి దాటడం (యోహా 5:24)
- తీర్పు నుండి తప్పింపబడడం మరియు నిత్యజీవం పొందితిమి (యోహా 3:16)
- దేవునితో సమాధానం (2 కొరింథీ 5:19)
- నీతిమంతులుగా తీర్చబడడం (రోమా 5:11)
- అక్షయతను ధరించుకొంటాం (1 కొరింథీ 15:54)
- అతిపరిశుద్ధ స్థలములోకి ప్రవేశం (హెబ్రీ 10:19–20; కొలొస్స 3:1–11)
- క్రీస్తు సారూప్యతలోకి మారే ఆశీర్వాదం (ఎఫెసీ 2:12–13)
- మనం దేవుని పిల్లలముగా గుర్తింపు (యోహా 1:12)
- మనకు ఉత్తరవాది లభించడం (హెబ్రీ 7:25)
- మనం నూతన సృష్టిగా గుర్తించబడటం (2 కొరింథీ 5:17)
- పరిశుద్ధాత్మతో సహవాసం (గలతీ 4:6)
- మనం పునరుత్థానులైతిమి (కొలొస్స 2:12)
- మనం ఆయన స్వాస్థ్యము (1 పేతురు 2:9–10)

## రక్షణ పొందుటకు 'అర్హత'

రోమా 10:9–10 ప్రకారం, మనిషి తాను పాపంలో ఉన్నానని, ఆ పాపం వలన దేవునికి దూరమై, ఉగ్రతకు పాత్రుడనని గ్రహించి, యేసయ్యను తన రక్షకునిగా, ప్రభువుగా నోటితో ఒప్పుకొని, అయన మరణ, పునరుత్థానాన్ని హృదయంలో అంగీకరించి విశ్వసించిచేతే చాలును,

- ప్రశ్చాత్తాప హృదయంతో పాపాన్ని ఒప్పుకుని ప్రభువును హృదయంలోకి అంగీకరించుట.

## ముగింపు

ప్రభువు ఇచ్చు నిత్యజీవానికి అర్హుడవు కావలయునంటే నీ హృదయంలోని పాపమును ఒప్పుకొని, విడిచిపెట్టి, యేసుక్రీస్తును నీ స్వంత రక్షకునిగా, ప్రభునిగా, దేవునిగా అంగీకరించుము.

- మన్నయిన ఈ శరీరము మరల భూమికి చేరును, ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును (ప్రసంగి 12:7).
- రేపేమి సంభవించునో నీకు తెలియదు గనుక, ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము (2 కొరింథీ 6:2).

– యం.ఓబులేసు, స్టాఫ్,
మహబూబ్‌నగర్

అజ్ఞాత పాత్రలు



# దేవుని రాజదండమును కలిగిన గోత్రకర్త

మానవ చరిత్రలో యూదులకు పితరుడు మరియు ప్రభువైన యేసు క్రీస్తు జన్మించిన యూదా గోత్రానికి మూల పురుషుడు యూదా (మత్తయి 1:2, లూకా 3:34). యూదా పేరు హెబ్రీ పదమైన 'యెహూదా' నుండి వచ్చింది. అనగా 'దేవునికి స్తుతి' లేదా 'దేవునికి కృతజ్ఞతార్పణ' అని అర్థం (ఆది 29:35).

### యూదా కుటుంబం

క్రీస్తు పూర్వం 1566 సం॥లో పద్దనరామనే ప్రాంతంలో యూదా జన్మించినట్లుగా చరిత్ర చెబుతోంది. యాకోబు, లేయాలకు కలిగిన సంతానములో నాలుగవ కుమారుడు. రూబేను, షిమ్యోను మరియు లేవి ఇతని అన్నలు కాగా, ఇశ్శాఖారు, జెబూలూను యూదాకు తమ్ముళ్లు. దీనా ఇతని చెల్లెలు. దాను, నఫ్తాలి, గాదు, ఆషేరు, యోసేపు మరియు బెన్యామీనులు యాకోబుకు మిగతా ముగ్గురి భార్యల ద్వారా యూదాకు సంక్రమించిన తోబుట్టువులు (ఆది 35:23-26). తన సహోదరులతో కలిసి యూదా కుటుంబ వ్యాపకమైన గొర్రెల మందను మేపుతూ పెరిగాడు. యూదా భార్య కనానీయుడైన షూయ కుమార్తె. ఆమె ద్వారా యూదాకు కలిగిన కుమారులు ఏరు, ఓనాను మరియు షేలా (ఆది 38:2-5).

### యూదా జీవితం / గుణలక్షణాలు

చిన్నవాడైన యోసేపుపై యూదా ఇతర సహోదరులతో పాటు పగబట్టి అసూయపడ్డాడు (ఆది 37:2-11). అయితే యోసేపును చంపుటకు కానీ హాని చేయుటకు కానీ ఒప్పుకొనక యోసేపును బ్రతికి ఉంచుటకు సహోదరులను సమ్మతింపచేసాడు (ఆది 37:26-28).



అదే సమయంలో యూదా తన సహోదరులను విడిచిపెట్టి అదుల్లామీయుడైన ఒక స్నేహితుని యొద్ద ఉండుటకు వెళ్లి, షూయ అను ఒక కనానీయుని కుమార్తెను పెండ్లి చేసుకున్నాడు (ఆది 38:1-2, 12).

అప్పటి లెవిరేట్ ఆచారము ప్రకారం తన చిన్న కుమారుడైన షేలాను పెద్దవాడుగా అయినప్పటికీ ఇచ్చిన మాటచొప్పున విధవరాలైన కోడలు తామారుకు ఇవ్వలేదు (ఆది 38:11,14). తాను షేలాకు ఇయ్యబడకుండుట చూచి తన వైధవ్య వస్త్రములను తీసివేసి, ముసుకు వేసికొని శరీరమంతయు కప్పుకొని, తిమ్నాతునకు పోవు మార్గములో నుండు ఏనాయిము ద్వారమున కూర్చుండగా తామారని తెలియక వేశ్య అనుకుని ఆమెతో వ్యభిచారము చేసి ఇద్దరు కవల కుమారులు పెరెసు మరియు జెరహులకు తండ్రి అయ్యాడు (ఆది 38:16, 30). పశ్చాత్తాపపడి తామారు తనకంటె నీతిమంతురాలని చెప్పి మరి ఎప్పుడూ ఆమెను కూడలేదు (ఆది 38:26). కొన్ని సం॥లు గడిచిన పిమ్మట యూదా తిరిగి తన సహోదరుల దగ్గరకు వచ్చాడు.



ఐగుప్తు నుండి ధాన్యము కొనితెచ్చుకునే ప్రయాసలో బెన్యామీనును యోసేపు దగ్గరికి తీసుకొనిపోవుటకు మరియు తిరిగి తెచ్చుటకు తండ్రియైన యాకోబును ఒప్పించి మాట ఇచ్చాడు (ఆది 43:3-5, 8-10). వెండి గిన్నె బెన్యామీను ధాన్యపు గోనెలో దొరికినప్పుడు బెన్యామీను యోసేపు వద్ద దాసునిగా ఉండాల్సిరాగా, యూదా చొరవ తీసుకుని బెన్యామీనుకు బదులుగా తనను పూచీకత్తుగా యోసేపు ముందు ఉంచాడు (ఆది 44:33).

యోసేపునకు వృద్ధుడైన వారి తండ్రి యాకోబు గురించి మరియు తమతో లేని యోసేపు గురించి విశదపరచి చెప్పాడు (ఆది 44:18). యూదా యొక్క ఈ వివరణే తన్నుతాను బయలుపరచుకొనుటకు యోసేపును ప్రేరేపించింది. 20 సం॥ల తర్వాత యోసేపు తన తండ్రిని తిరిగి కలుసుకునే ప్రక్రియలో కూడా యూదాకు ప్రత్యేకమయిన బాధ్యతలప్పగించబడ్డాయి (ఆది 46:28). దాదాపు 119–129 సం॥లు జీవించిన యూదా, ఐగుప్తుకు వెళ్ళాక 86 సం॥ల తర్వాత క్రీ.పూ 1448–1437 సం॥ల మధ్యకాలములో చనిపోయినట్లుగా చరిత్రకారులు వ్రాసారు.

## యూదా విశిష్టత

ఇశ్రాయేలు 12 గోత్రములలో తన ముగ్గురు అన్నలను కూడా కాదని యూదా గోత్రమును దేవుడు ప్రత్యేకంగా ఎంచుకుని ఏర్పరుచుకున్నాడు (1 దిన 5:2, కీర్త 78:68). బైబిలులో ఎక్కువగా వ్రాయబడింది, మాట్లాడబడింది యూదా గోత్రం గురించే.



దేవుడు లోకరక్షకుడైన మెస్సీయను యూదా గోత్రము నుండి ఉద్భవింపచేసాడు (హెబ్రీ 7:14). అధికారానికి, శక్తికి, ఆధిపత్యానికి సూచికయైన సింహముతో పోల్చబడిన క్రీస్తును యూదా గోత్రపు కొదమ సింహముగా పేర్కొనడంతో పాటు ఘనత, దైవరక్షణలతో యూదా గోత్రమును దేవుడు ఎన్నుకున్నాడు (ప్రక 5:5). ఎన్నటికీ తొలగని రాజదండముతో యూదాను దీవించాడు (ఆది 49:8–12, కీర్త 60:7). బలమైన చక్రవర్తులు దావీదు మరియు సొలొమోనులు కూడా యూదా నుండియే వచ్చారు (1 దిన 28:4). అన్నింటిలోనూ దేవుడు యూదాను ప్రథమునిగా ఉంచాడు (ప్రక 7:5).

## యూదా నుండి నేర్చుకోదగిన విషయాలు

1. ఇతరులను ద్వేషించినా, తప్పు తెలుసుకొని మరలా ద్వేషింపకయుండుట.
2. దేవుడిచ్చిన ప్రదేశాన్ని పరివారాన్ని విడిచిపెట్టక యుండుట.
3. ఇచ్చిన మాట నెరవేర్చుట మరియు పాపాన్ని విడిచిపెట్టుట.
4. దొరికిన అవకాశాల్లో చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించుట.
5. దేవుడిచ్చిన భాగ్యాల్ని, బాధ్యతల్ని తర్వాతి తరాలకు ప్రసాదించుట.


– రాజేష్ బాబు గుడిపల్లె,
హైదరాబాద్

PUZZLE



## పౌలు మొదటి మిషనరీ ప్రయాణము

అపొ. కార్య (13-15 అధ్యాయాలు)




### అడ్డం

1. ప్రార్థనతో జతగా ఆచరించబడినది (5)
2. పౌలుతో సువార్త ప్రయాణం చేసినవాడు (3)
4. ప్రజలకు ఏదైనా బోధ వాక్యము చెప్పుమని కోరినవారు (12)
7. స్వస్థత పొందడానికి అతనిలో పౌలు ఇది కనుగొన్నాడు (4)
9. దీనిలో ప్రవేశించాలంటే అనేక శ్రమలను అనుభవించాలి (6) (write it from back)
11. నిత్యజీవమునకు అపాత్రులుగా ఎంచుకొనుచున్నవారు (3)
12. పౌలు, బర్నబాల పేర్లు ఇక్కడ మార్చబడ్డాయి (2)
10. దీనిలో ప్రవేశించాలంటే అనేక శ్రమలను అనుభవించాలి (6) (write it from back)

### నిలువు


1. దేవుడు వారి హృదయాలను దీనితో నింపాడు (4)
2. వారు శిష్యుల యొద్ద గడిపిన కాలము (5)
3. అపవాది కుమారుని యొక్క ఊరు (2)
5. వీరు కూడా పౌలు మీద రాళ్ళు వేసారు (7)
6. జన సమూహములో భేదములు పుట్టినప్పుడు ఏర్పడిన రెండు వర్గాలు (8) (write them from down)
8. పౌలు బర్నబాలను వెంబడించిన వారు దీనియందు నిలకడగా ఉండాలని వారు చెప్పారు (5)
10. వీరు మనుష్య రూపము ధరించి వచ్చారని జనసమూహము తలంచారు (4)

– డి.రాము, కాటారం

# పుస్తక పరిచయం



**1.బుక్ టైటిల్ : అసాధారణంగా జీవించుట**
**2.రచయిత : విలియమ్ మెక్ డొనాల్డ్**
**3.పేజీలు : 141**
**4.పబ్లిషర్స్ : గుడ్ షెఫర్డ్ బుక్స్**
**5.వెల : 60/-**




భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరు ఇతరుల కంటే భిన్నమైన జీవితం కలిగి ఉండాలని, ప్రత్యేకంగా ఉండాలని అందరూ తనను చూసి అతనిలా జీవించాలని అనిపించు కోవాలనుకుంటారు. నిజానికి క్రీస్తుని రక్షకునిగా అంగీకరించి ఆయనను వెంబడించే వారు మాత్రమే ఆవిధముగా జీవించగలరు. 'అసాధారణంగా జీవించుట' అనే పుస్తకము చదివితే మనకు అర్థం అవుతుంది.

'అసాధారణంగా జీవించుట' అనే పుస్తకం పేరు చూడగానే మనకు తెలియకుండానే చదవాలనే ఆలోచన వస్తుంది. ఆశ్చర్యమైన సాక్ష్యాలు ఈ పుస్తకంలో కనిపిస్తాయి. సాధారణమైన వ్యక్తులు వారి కష్టకాలంలో, పరిస్థితులలో, క్లిష్ట సమయాలలో ప్రభువును ఇతరులకు చూపించిన తీరు చూస్తే చాల ఆశ్చర్యంగా ఉంటుంది.

ఈ పుస్తకంలో '30' సాక్ష్యాలు ఉన్నాయి. వారిలో పేదలు, ధనికులు, సైనికులు, భర్తలేని వారు, ఆటగాళ్లు కూడా ఉన్నారు. క్రైస్తవ జీవితమంటే రక్తమాంసాలకు అతీతంగా నడుస్తూ, అది అవిశ్వాసులైన పొరుగువారి కంటే భిన్నంగా ఉండాలి అని ఈ జీవిత కథా సంకలనం నొక్కి చెప్పే కొన్ని విషయాలు ఈ పుస్తకంలో మనకు కనిపిస్తాయి.



ఈ పుస్తకం చదివినప్పుడు మన యొక్క జీవితంలో కూడా అసాధారణంగా జీవించాలని ఆలోచన మనకు వస్తుంది. మన ఆత్మీయ ఎదుగుదలకు, ఈ పుస్తకం ఎంతో ప్రోత్సహం ఇస్తుంది. నీవు నేను ఉన్న పరిస్థితులలో దేవునికి నమ్మకంగా, ఇతరులకు మాదిరికరంగా ఉండాలని ఆలోచన తెప్పిస్తుంది. ఎంతో ఉపయోగకరమైన ఈ పుస్తకమును కొని తప్పక చదవగలరు.

– సి. రఘుపతి, స్టాఫ్ కోఆర్డినేటర్, ఆదిలాబాద్

.....................................

## జూన్'20 పజిల్ - రూతు గ్రంథం

**జవాబులు మరియు రెఫరెన్సులు:**

**అడ్డం:**

**2.**పరిగె **(2:2)**
**5.**ఎఫ్రాతా **(4:12)**
**7.**మారా **(1:20)**
**8.**ముగ్గురు **(4:11-12)**
**9.**యోగ్యురాలు **(3:11)**
**11.**యవల కోత **(1:22)**
**12.**నాలుగు
**16.**న్యాయాధిపతులు **(1:1)**
**17.**స్వాస్థ్యము **(4:6)**

**నిలువు:**


**1.**రూతు, నయోమి
**3.**రిక్తురాలు **(1:21)**
**4.**ఆరు కొలల యవలు **(3:15)**
**6.**తామారు **(4:12)**
**8.**ముత్తాత **(4:21)**
**10.**రాహేలు, లేయా **(4:11)**
**13.**కళ్లము **(3:2)**
**14.**దో **(1:2)**
**15.**పది **(4:2)**

**" డాక్టర్ బిల్లీ గ్రాహం - దేవుని రాయబారి**

**నేను అనేక ద్వారాల్ని సువార్త కొరకు తెరుస్తూ ఉంటాను.....**

**నేనేం చేయాలో, ఎంతవరకు చేయాలో నిర్ణయించేది ఆ ప్రభువే... "**

బిల్లీ గ్రాహం ఎప్పుడూ ఈ మాటలు చెబుతూ ఉంటారు.




తూర్పు జర్మనీలోని బ్రాండెన్‌బర్గ్ గేట్ వద్ద బిల్లీ గ్రాహం ప్రసంగిస్తున్నారు. దేవుడు తనతో మాట్లాడుతున్నప్పుడు మార్టిన్ లూథర్ ఈ పుస్తకాన్ని చదువుతూనే ఉన్నాడు. అది చరిత్రనే మార్చివేసింది. మీరీ పుస్తకం వద్దకు తిరిగి రండి. దీన్ని చదవండి. ధ్యానించండి. దేవుడు మీతో మాట్లాడుతాడు. ఒకవేళ మీ ద్వారా మరోసారి చరిత్ర మార్చబడవచ్చు.....

తాను కమ్యూనిజాన్ని గురించి మాట్లాడి, చేరి వచ్చిన జనసమూహంలో కలవరం రేపలేదు. తాను తెలుసుకున్న సత్యం మాత్రమే మాట్లాడటం నేర్చుకున్నాడు. అని బిల్లీని గురించి స్థానిక పత్రికలు ప్రశంసిస్తూ వ్రాసాయి.

మీరు దేన్ని విశ్వసిస్తారు...సముద్రతీరంలో ఉల్లాసంగా ఉన్న కొన్ని వేలమందితో కూడిన గుంపును ఉద్దేసించి బిల్లీ గ్రాహం ప్రశ్నించాడు. శృంగారాన్ని అని వారంతా మూకుమ్మడిగా సమాధానమిచ్చారు. అవును! శృంగారం చాలా ప్రాముఖ్యమైనదే... అదే లేకుండా ఉంటే మనమీనాడు యిక్కడ ఉండేవాళ్లం కాదు అని బిల్లీ సమాధానం ఇచ్చాడు. అతడు ఏ వయస్సు వారినైనా ఆకర్షించేవాడు. యేసు క్రీస్తును గూర్చి బిల్లీ మాట్లాడుతుంటే ఒక గంటసేపు వారంతా మౌనంగా విన్నారు.

డా. బిల్లీ గ్రాహం ప్రపంచంలోనే గొప్ప సువార్తికునిగా గుర్తింపు పొందారు. ఆయన

విశ్వవ్యాప్తంగా పలు దేశాలు పర్యటించి పది కోట్లకు పైగా ప్రజలకు సువార్తను ప్రకటించాడు. సామాన్య ప్రజలకు మాత్రమే కాకుండా అనేక దేశాలలోని దేశాధినేతలకు సహితం సువార్తను ప్రకటించి ఇరవైయ్యవ శతాబ్దంలో గొప్ప సువార్త విప్లవానికి నాందీ పలికాడు. నూతనంగా కనుగొనబడిన ప్రచార మాధ్యమాలైన రేడియో, టెలివిజన్, శాటిలైట్ మొదలగు వాటి ద్వారా కోట్లాదిమంది ప్రజలను దేవుని వద్దకు నడిపించాడు బిల్లీ గ్రాహం.

## బాల్యం మరియు విద్యాభ్యాసం

బిల్లీ గ్రాహం ఒక సామాన్య కుటుంబంలో అమెరికా దేశంలో నార్త్ కారలీనాలోని చార్లెటి అనే గ్రామంలో నవంబర్ 7, 1918లో జన్మించాడు. ఆయన వారికి గల పశువులశాలలో అన్ని పనులను చేయడం నేర్చుకున్నాడు. అతని తల్లిదండ్రులిరువురూ స్కాటిష్ సంఘానికి చెందిన ప్రెస్బిటేరియన్లు. బిల్లీ పూర్తి పేరు బిల్లీ ఫ్రాంక్. తన కుటుంబ సాంప్రదాయం ప్రకారం క్రమంగా ఆరాధనలలో పాల్గొనేవాడు. అతడు తన 16 ఏండ్ల వయస్సులో 'మొర్దెకై స్థాలర్ హావ్' అనే సువార్తికుడు ప్రసంగిస్తుండగా విని క్రీస్తును తన స్వంత రక్షకునిగా అంగీకరించాడు.

బైబిల్ స్కూల్‌లో కొన్ని దినాలు చదివిన తరువాత బిల్లీ తాంపాలోని ఫ్లొరిడా బైబిల్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరాడు. అక్కడ అతనికి వీధులలో ప్రసంగించడానికి అవకాశం వచ్చింది. 21 సంవత్సరాలకే అతడు బాప్టిస్ట్ సంఘంలో కాపరిగా అభిషిక్తుడయ్యాడు. ఆ తరువాత అతడు 1943లో చికాగోలోని వీటన్ కళాశాలలో ఆంత్రపాలజీ నందు గ్రాడ్యుయేషన్ చేశాడు.

ఆగష్టు 13,1943 సంవత్సరంలో అతను రూత్ బెల్‌ను వివాహం చేసుకున్నాడు. ఆమె చైనాకు చెందిన వైద్య మిషనరీ కుమార్తె. ఆమె కాలేజీలో అతనికన్నా ఒక సంవత్సరం పెద్దది. ఎంతోకాలంగా తన ప్రక్కన తన భార్యగా నిలువబెట్టేందుకు దేవుడు తయారు చేసిన స్త్రీగా రూత్‌ను గురించి తలంచాడు బిల్లీ. ఆమె మేధాశక్తి, ధృఢ చిత్తము, క్రీస్తు యేసు పట్ల ప్రేమ, అతనిని ఆమె వైపు ఆకర్షించాయి. బిల్లీలోని జీవితాశయాన్ని, అంకిత భావాన్ని కనుగొంది రూత్. దేవుని కనుగొన్న వ్యక్తిగా, దేవున్ని సంతోష పరిచేందుకు ఆతురత కలిగిన వ్యక్తిగా బిల్లీని ఆమె దృష్టించింది.

చికాగో సరిహద్దులలో ఉండే ఒక చర్చిలో రెండు సంవత్సరాలు పరిచర్య చేసిన తరువాత ఆయనకు "ప్రీచింగ్ విండ్‌మిల్" అనే పేరు వచ్చింది. నార్తన్ సెమినరీకి చెందిన ప్రొఫెసర్ టారీ జాన్సన్ బిల్లీని తన రేడియో ప్రోగ్రాం "Songs in the night"లో ప్రసంగించవలసిందిగా ఆహ్వానించాడు. 1945లో జాన్సన్ యూత్ ఫర్ క్రైస్ట్ అనే సంస్థను స్థాపించి, శనివారం రాత్రి ర్యాలీలను నిర్వహించాడు. బిల్లీని పూర్తికాలపు సేవకునిగా తన సంస్థలోనికి తీసుకున్నాడు. 1946లో అమెరికా, ఇంగ్లండ్ మరియు యూరప్‌లలో పర్యటించాడు. ఆయనను తిరిగి రావల్సిందిగా అనేకులు కోరారు. 1946-47లో అతడు క్లిఫ్ బరోస్‌తో కలిసి 21 బ్రిటిష్ పట్టణాలను దర్శించి 360 మీటింగ్‌లను నిర్వహించాడు. స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత, సౌవార్తిక దళాన్ని ప్రారంభించాలనే ఆలోచన అతనికి కలిగింది. క్లిఫ్ బరోస్, గ్రాడీ విల్సన్, చికాగోలో తనతో కలిసి పనిచేసిన గాయకుడు బెవర్లీ షాలతో కలిసి పట్టణ వ్యాప్తంగా కొన్ని కాంపైన్‌లను నిర్వహించాడు. ఇవి అంతగా విజయవంతం కానప్పటికి ఆ బృందం విడిపోకుండా తమ తప్పిదాలకు కారణాలను విశ్లేషించుకున్నారు.

## బిల్లీ గ్రాహం ఇవాంజలికల్ అసోసియేషన్

1949లో లాస్ ఏంజెల్స్‌లో జరిగిన కాంపైన్ బిల్లీ పరిచర్యలోనే ఒక మైలురాయి. పునరుజ్జీవింపడిన శక్తి మరియు అధికారముతో ఆయన ప్రసంగించాడు. మూడు వారాల పాటు నిర్వహించాలని మొదట తలంచినప్పటికీ అవి ఎనిమిది వారాలపాటు పొడిగించబడ్డాయి. ఆ సభలలో ప్రముఖ రేడియో వక్త స్టూవర్ట్ హాంబ్లెన్ మరియు జిమ్ వాస్ అనబడే గాంగ్‌స్టర్ రక్షణ పొందడం బిల్లీకి ఎక్కువ పేరు సంపాదించి పెట్టింది. నూతన ప్రదేశాలలో కూడా ప్రజలు ఇటువంటి కూడికల పట్ల ఆసక్తి చూపడంతో బిల్లీ ఒక సంస్థను స్థాపించడం యొక్క అవసరతను గుర్తించాడు. 1950లో బిల్లీ గ్రాహం ఇవాంజలికల్ అసోసియేషన్‌ను స్థాపించాడు. దాని ప్రధాన కార్యాలయాన్ని మినియాపోలిస్‌లో ప్రారంభించి ఇద్దరు సేవకులను పూర్తికాల పరిచర్యకై నియమించారు. వారికి ప్రతీ నెలా ప్రేమతో కొంత కానుక ఇవ్వడం కాకుండా చక్కని జీతం ఇవ్వాలని తీర్మానించాడు. కాంపైన్‌కు బదులుగా క్రూసేడ్ అని వ్యక్తిగత

పరిచారకుడు బదులుగా కౌన్సిలర్ అనే పదాలను వాడుకలోనికి తెచ్చాడు. స్థానిక సంఘాల ప్రతినిధుల ఆహ్వానం మేరకే ఆయా పట్టణాలలో క్రూసేడ్‌లను నిర్వహించాలని తీర్మానించారు. కౌన్సిలర్‌గా వుండేవారికి ప్రత్యేక శిక్షణనిచ్చి వారి ద్వారా నూతన విశ్వాసులు తమ స్థానిక సంఘాలకు హాజరు అగునట్లుగా ప్రోత్సహించారు. బహిరంగ కూడికలో యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించిన ప్రతి ఒక్కరికీ క్రైస్తవ జీవితంలో మంచి ప్రారంభం ఇచ్చి పోత్సహించాలని ఆయన గుర్తించారు.

1952లో వాషింగ్టన్‌లో జరిగిన క్రూసేడ్‌లో బిల్లీ ప్రసంగం అనంతరం ఇచ్చిన ఆల్టర్ కాల్‌కు అనేక లక్షల ప్రజలు, రాజకీయ నాయకులతో పాటు భవిష్యత్తులో ప్రెసిడెంట్స్ కాబోయే రిచర్డ్ నిక్సన్ మరియు లిన్‌డన్ జాన్సన్‌లు కూడా ముందుకు వచ్చారు. బిల్లీ క్రైస్తవ నాయకుల ద్వారా అమెరికా ప్రజలను తిరిగి దేవుని వైపు మరల్చాలని దేశాధ్యక్షులైన ఐసన్‌హెూవర్ మరియు కెనడీలను కోరారు. అమెరికా పాఠశాలల్లో సెగ్రిగేషన్ కొరకు ఆయన కృషి చేశారు. జాతి ఐక్యత క్రూసేడ్ నిర్వహించుట ద్వారా సుప్రీం కోర్టువారు దానిని నిలుపుదల చేశారు.

తన నడి వయస్సులోనే దేశంలోనే ప్రముఖ సువార్తికునిగా గుర్తింపు పొందారు బిల్లీ. ఆయన అనేక మాధ్యమాల ద్వారా అవుట్‌రీచ్ పరిచర్యను నిర్వహించడం ప్రారంభించారు. బిల్లీ రేడియో ప్రోగ్రాం 'అవర్ ఆఫ్ డెసిషన్' విజయవంతంగా ప్రారంభించబడింది. ఒక వార్తా పత్రికలో 'మై ఆన్సర్' అనే శీర్షికతో ప్రతిరోజూ ప్రచురించేవారు. ఆయన రచించిన పుస్తకం 'పీస్ విత్ గాడ్' కూడా బెస్ట్ సెల్లింగ్ బుక్‌గా ఖ్యాతి పొందింది. ఆ తరువాత Mr.Texas మరియు OIL TOWN, USA చలనచిత్రాల ద్వారా కూడా పరిచర్యను వృద్ధి చేశారు.

1954లో మార్చి నెలలో లండన్‌లోని మూడు నెలల క్రూసేడ్ సమయంలో, అక్కడివారు మొదట వ్యతిరేకించినప్పటికీ తన దీన స్వభావంతో బ్రిటిష్ ప్రజల మరియు ప్రెస్ యొక్క మనస్సులను గెలుచుకున్నాడు. ఆయన క్వీన్ మార్గరేట్ ఆహ్వానం మేరకు విండ్‌సర్ కాసల్‌లో ప్రసంగించారు. 1961, 1966, 1973లో కూడా బ్రిటిష్ వారు ఆహ్వానించారు. ఆయన ప్రసంగాలను శాటిలైట్ ద్వారా 51 దేశాలలో ప్రదర్శించారు.

## ప్రపంచ వ్యాప్తంగా సువార్త ప్రకటన

1959 నుండి బిల్లీ ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్, ఆఫ్రికా(1960), జపాన్ మరియు ఇండియా (1966), సింగపూర్ (1968), బ్రెజిల్ (1974), ఈశాన్య తూర్పు దేశాలలో (1975), కమ్యూనిస్ట్ దేశాలు హంగేరీ (1977), పోలండ్ (1978), రోమన్ చర్చ్ ఆహ్వానం మేరకు ఈస్ట్ జర్మనీ, చెకోస్లోవేకియా (1982)లలో ప్రసంగించారు. 1966 బెర్లిన్‌లో ప్రపంచ సౌవార్తిక సమావేశాలను నిర్వహించారు. 1974లో లూసానా సమావేశాలకు అనేక మంది ప్రపంచ క్రైస్తవ నాయకులను ఆహ్వానించి సువార్తీకరణ మరియు సాంఘిక బాధ్యతలపై చర్చించారు. ఆ తరువాత 1983లో 4,000 మంది థర్డ్ వరల్డ్ దేశాలకు చెందిన సువార్తీకులకు సమావేశాలను నిర్వహించి వారిని ప్రోత్సహించారు. తాను కొన్ని పొరపాట్లు చేశానని బిల్లీ ఒప్పుకుంటారు. కాని వాటి ద్వారా పాఠాలను నేర్చుకున్నానని అంటూ తన తప్పిదాలకై క్షమాపణలను కూడా కోరేవారు. ప్రాథమికంగా దేవుని గూర్చి అంగీకరించని వారికి కూడా సువార్తను ప్రకటించడం పట్ల కొందరు ఆయనను విమర్శించేవారు. మరికొందరు ఆయన సాంఘిక పరమైన సువార్తను ప్రకటించడంలో విఫలమయ్యారని ఆరోపించేవారు. రాజకీయాలలోనికి రావాలంటూ ఆయనను అనేకమార్లు ఆహ్వానించి నప్పటికీ ఆయన తన పరిచర్య పిలుపుకు లోబడి నమ్మకంగా నిలబడ్డారు. దాని ఫలితంగా క్రైస్తవ విశ్వాసం అనేక మిలియన్ల ప్రజలకు చేరింది. విశ్వసించిన అనేకులు తమ ఉన్నతమైన ఉద్యోగాలను వదిలి తమను తాము జీవితకాల పరిచర్యకు సమర్పించుకున్నారు.

1959లో ఒక విజయవంతమైన క్రూసేడ్ తరువాత బిల్లీ ఇలా వ్రాశారు ... క్రూసేడ్ల ఫలితంగా ఒక పట్టణ జీవితాన్ని మార్చడం కాదు గాని, వ్యక్తిగతంగా వారి జీవితాలను పూర్తిగా మార్చివేసి, అనేక సంఘాలు పునరుజ్జీవింపబడుట మరియు నాయకులు నూతన దర్శనం పొందుట. సువార్త కూడికల యొక్క నిజమైన విజయం గాయక బృందంపై గాని, ప్రజలపై గాని, క్రీస్తును గూర్చి తెలుసుకోవాలనే ఆసక్తి కనబరచే వారి సంఖ్యపై గాని ఆధారపడి ఉండదు. అది ప్రజల హృదయాల్లోను, జీవితాల్లోను వచ్చే మార్పుపై మాత్రమే ఆధారపడి ఉంటుంది అని

ఆయన విశ్వసిస్తారు. 1963లో నార్త్ అమెరికాలోని లాస్ఏంజెల్స్ క్రూసేడ్‌కు 1,54,254 మంది 1973లో దక్షిణ కొరియాలోని సియోల్‌లో జరిగిన క్రూసేడ్‌కు 11 లక్షల మంది హాజరయ్యారు. 1956లో మొట్టమొదటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను కలిశారు. 1977లో ఆంధ్ర ప్రదేశ్ లో ఇళ్ళు, తుఫాన్‌లో ఇళ్ళు కోల్పోయిన వారికి చినగంజాం, గణపేశ్వరంలోని 285 కుటుంబాలకు గృహాలు నిర్మించి యిచ్చారు. కృతజ్ఞతగా వారు తమ ఊరికి బిల్లీ గ్రాహం నగర్ అని పేరు పెట్టుకున్నారు.

**ముగింపు**

మరణాన్ని గురించి మాట్లాడినప్పుడల్లా చిరునామా మార్పు అని వివరించేవారు. తన వృద్ధాప్యంలో బిల్లీ అనేక వ్యాధులతో బాధపడ్డారు. ప్రోస్టేట్ కాన్సర్, పార్కిన్సన్ మొదలగు అనారోగ్య సమస్యలతో బాధపడుచూ ఫిబ్రవరి 21, 2018లో తన 99వ ఏట ప్రభువు సన్నిధికి చేరుకొని పరలోకాన్నే తన చిరునామాగా చేసుకున్నారు.

**నేను దేవునికి ఎంతో నమ్మకంగా సేవ చేసినప్పటికీ నా శరీరంలో అస్వస్థతలను అనుమతించినందుకు నేను ఆయనను అన్యాయస్థునిగా భావిస్తున్నానేమోనని ఒక వ్యక్తి నన్ను ప్రశ్నించాడు. నేనలా అనుకోవటం లేదని నేనతనికి ఉత్తరమిచ్చాను. అనారోగ్యం కలగడం, శ్రమపడటం మానవ శరీర విషయంలో ఒక సహజమైన, సర్వ సాధారణమైన ప్రక్రియ. అయితే దాని విషయంలో మనం ఎలా ప్రతిస్పందిస్తున్నాం అనేదే ప్రాముఖ్యమైన విషయం. కోపంతో దేవుని నుండి ప్రక్కకు తొలిగామా లేక ఆయనయందలి నమ్మకంతో ఆయనకు మరింత దగ్గరయ్యామా అన్నదే మన విశ్వాస జీవితంలో ప్రాముఖ్యం.**

(పై వ్యాసం జెఫరీ హాంక్స్ రచించిన '70 గ్రేట్ క్రిస్టియన్ లీడర్స్ చేంజింగ్ ది వరల్డ్' అనే పుస్తకం మరియు ఇంటర్నెట్ వనరుల ఆధారంగా వ్రాయబడింది)

– **రూత్ వినయ్**, రంగారెడ్డి జిల్లా

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## NEWS ALERTS

★ కరోనా బారిన పడిన వారికి చికిత్స అందించాలనే లక్ష్యంతో.. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (టిమ్స్) ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభమయ్యాయి. కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయినవారు చికిత్స నిమిత్తం ఇక్కడికి వస్తున్నారు. అయితే వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని మాత్రమే ప్రస్తుతానికి చేర్చుకొని చికిత్స అందిస్తున్నారు.

★ రాష్ట్రంలో మరో రెవెన్యూ డివిజన్ ఏర్పాటైంది. సంగారెడ్డి జిల్లా జోగిపేట– అందోలు పేరుతో జోగిపేట కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ జిల్లాలో ఇప్పటికే మూడు రెవెన్యూ డివిజన్లు ఉండగా సంగారెడ్డి డివిజన్‌ను రెండుగా విభజించి నాలుగో డివిజన్‌ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ సోమవారం గెజిట్ ప్రకటన జారీ చేశారు.

★ పాలిసెట్–2020 ప్రవేశపరీక్ష ర్యాంకుల ఆధారంగానే వ్యవసాయ డిప్లొమా కోర్సుల్లో సీట్లు భర్తీ చేస్తామని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ సుధీర్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్ రాయడానికి ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

★ పాఠశాలలు తెరిచి తరగతి గదుల్లో విద్యా బోధన ప్రారంభమయ్యే వరకు ఈ విద్యా సంవత్సరం ఇంటి వద్ద నుంచే విద్యార్థులు చదువుకునేందుకు సీబీఎస్ఈ తరహాలో ప్రత్యామ్నాయ విద్యా క్యాలెండర్‌ను అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. దీనికి సంబంధించి విధి విధానాలను కొద్ది రోజుల్లో ప్రభుత్వం ప్రకటించనుంది.ఆగస్టు మొదటి వారం నుంచి దీన్ని అమలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.



# జులై 2020

# ప్రార్థనాంశాలు

### ఈస్ట్ తెలంగాణ

రీజనల్ కో–ఆర్డినేటర్ – సహో. వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: ఖమ్మం – సహో. దయాకర్
వరంగల్ – సహో. యం. అనీల్
స్టాఫ్: సహో. రాజేష్ దాసరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్: సహో. ఎల్. శ్రీధర్
గ్రాడ్యుయేట్ హెల్పర్: సహో. కె. కిరణ్ కుమార్

**భూపాలపల్లి:** కరోనా పరిస్థితులలో గ్రాడ్యుయేట్స్ మరియు స్టూడెంట్స్‌కు దేవుని కాపుదల బట్టి స్తుతించండి

రానున్న అకడమిక్ ఇయర్‌లో బైబిల్ స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి

**పరకాల:** కరోనా పరిస్థితులలో గ్రాడ్యుయేట్స్ మరియు స్టూడెంట్స్‌కు దేవుని కాపుదల బట్టి స్తుతించండి

రానున్న అకడమిక్ ఇయర్‌లో బైబిల్ స్టడీస్ నిమిత్తం, స్టూడెంట్స్‌ను కలిసినప్పుడు వారు పాజిటివ్‌గా రెస్పాండ్ అగునట్లు ప్రార్థించండి

**జనగాం:** కరోనా పరిస్థితులలో గ్రాడ్యుయేట్స్ మరియు స్టూడెంట్స్‌కు దేవుని కాపుదల బట్టి స్తుతించండి

ఇబియస్‌లు బిబియస్‌లుగా మారునట్లు, స్టూడెంట్స్‌ను కలిసినప్పుడు వారు పాజిటివ్‌గా రెస్పాండ్ అగునట్లు, ఫోన్ కాల్స్‌కు రెస్పాండ్ అగునట్లు ప్రార్థించండి

**ఘనపూర్:** గ్రాడ్యుయేట్స్ మరియు స్టూడెంట్స్‌కు దేవుని కాపుదల బట్టి స్తుతిస్తూ ఇబియస్‌లు బిబియస్‌లుగా మారునట్లు, స్టూడెంట్స్‌ను కలిసినప్పుడు వారు పాజిటివ్‌గా రెస్పాండ్ అగునట్లు, ఫోన్ కాల్స్‌కు రెస్పాండ్ అగునట్లు ప్రార్థించండి

**రాంపూర్:** కరోనా పరిస్థితిలో స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్ల కాపుదల కొరకు స్తుతించండి

ఇళ్లలో వున్న స్టూడెంట్స్ దేవునితో సమయం మంచిగా గడుపుటకు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, అరుణ్ మరియు రాజుల ఇండస్ట్రీ నిమిత్తం ప్రార్థించండి

**తొర్రూరు:** ఇప్పటి వరకు దేవుని కాపుదల బట్టి స్తుతించండి

ఇళ్లలో వున్న స్టూడెంట్స్ దేవునితో సమయం మంచిగా గడుపుటకు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్ కొరకు, సిస్టర్ ఉపేంద్ర వివాహం గురించి ప్రార్థించండి

**మహబూబాబాద్:** స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్ల కాపుదల కొరకు స్తుతించండి

బ్రదర్ చందు లాన్డ్ డిస్ప్యూట్ మరియు స్టూడెంట్స్ బైబిల్ స్టడీ, ఆరోగ్యం, జాబ్స్ నిమిత్తం ప్రార్థించండి

**ములుగు:** కరోనా పరిస్థితిలో స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్ల కాపుదల కొరకు స్తుతించండి

ఇబియస్ స్టార్ట్ చేయుటకు, గోవిందరావ్ పేటలో స్థానిక స్టూడెంట్స్ కాంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి

**వరంగల్:** కరోనా పరిస్థితిలో దేవుని కాపుదల, ఎల్‌టి క్యాంప్ బట్టి స్తుతించండి

ఇయు స్టూడెంట్స్ అందరి ఆత్మీయ ఎదుగుదల, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ కెరీర్, నూతన ఇయు కమిటీ, గ్రాడ్యుయేట్ కుటుంబాలన్నిటి కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, సిస్టర్ సుధా అనిల్, సిస్టర్ ఝాన్సిల సుఖ ప్రసవం నిమిత్తం ప్రార్థించండి

### వెస్ట్ తెలంగాణ

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. జి. మహారాజ్
మెదక్ – సహో. పి. నరేందర్
స్టాఫ్: ఆర్మూర్ – సహో. కె. రవికుమార్
సంగారెడ్డి – సహో. సి. హెచ్. ప్రభాకర్
స్టాఫ్ కో–ఆర్డినేటర్:
సిద్ధిపేట –సహో. సి.సిహెచ్.నాగరాజ్

**సిద్ధిపేట:** బ్రదర్ నాగరాజు సిద్ధిపేట స్టాఫ్‌గా అపాయింట్ అయినందుకు, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, ఇజియఫ్ కొరకు స్తుతించండి

బ్రదర్ నాగరాజు, ప్రకాష్, వంశీ మరియు సిస్టర్ లావణ్య వివాహాల నిమిత్తం, ఇయర్ ప్లాన్, న్యూ ఇజియఫ్ కమిటీ, స్టూడెంట్స్ గోపాల్, ప్రకాష్, డిప్లొమా ప్రశాంత్, ప్రశాంత్, మహిపాల్, బిటెక్ ప్రశాంత్, ఆనంద్, సాగర్, విజయ్, అక్షయ్‌ల ఆత్మీయ ఎదుగుదల మరియు స్టడీస్‌లో ఎక్సలెన్స్ నిమిత్తం ప్రార్థించండి

**పఠాన్‌చెరు:** గడచిన సంవత్సరం అంతా దేవుని కాపుదల, క్రమంగా కాంట్రిబ్యూషన్ పంపించుటను బట్టి, క్రమంగా జరుగుచున్న ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్, ఇజియఫ్ అఫ్లియేషన్ బట్టి స్తుతించండి

న్యూ ఇయర్ ప్లాన్, కమిటీ మెంబర్స్, రెగ్యులర్‌గా ఇజియఫ్ మరియు బైబిల్ స్టడీస్, యంపిసిలు జరుగునటు, అందరి ఆత్మీయ ఎదుగుదల, గ్రాడ్యుయేట్స్ అందరూ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, స్టూడెంట్స్ వారి ప్రాంతాలలో బైబిల్ స్టడీస్ స్టార్ట్ చేయగల్గునట్లు ప్రార్థించండి

**నిజామాబాద్ జోన్1:** జూమ్ యాప్ ద్వారా జరుగుచున్న బిబియస్, ఇజియఫ్‌ల కొరకు, స్టూడెంట్స్ అందరూ ఎల్‌టి క్యాంప్, సిఎంటిసి, అడ్వాన్స్‌డ్ ఐబియస్‌లకు అటెండ్ అయినందుకు, క్రమంగా జరుగుతున్న 30 రోజుల ప్రార్థన బట్టి స్తుతించండి

ఔట్ గోయింగ్ స్టూడెంట్స్ కెరీర్, 2020–21 స్టూడెంట్స్ కమిటీ, బ్రదర్ గోపి, సిస్టర్ లావణ్య, బ్రదర్ రాము, సిస్టర్ అనురాధ వివాహం, అందరి ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కెరీర్, ఫ్యూచర్ మరియు స్టాఫ్ రవి కుటుంబం కొరకు ప్రార్థించండి

**నార్త్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ – సహో. లూథర్ కింగ్
కరీంనగర్ – సహో. డి. రాము
స్టాఫ్: కరీంనగర్ – సహో. ఎన్. మోహన్
స్టాఫ్ కో–ఆర్డినేటర్ : ఆదిలాబాద్ – సహో. సి. రఘుపతి

**సిరిసిల్ల:** అందరి కాపుదల, విజయవంతంగా జరిగిన డిటి క్యాంప్ కొరకు స్తుతించండి

నూతన కమిటీ చురుకుగా పనిచేయునట్లు, సిరిసిల్లలోని యస్ఆర్ఆర్‌యస్, పాలిటెక్నిక్ మరియు అనేక కళాశాలలు రీచ్ అగునట్లు, బ్రదర్ సుధీర్ భార్య యొక్క సుఖప్రసవం, బ్రదర్ రాజశేఖర్ కుటుంబ రక్షణ మరియు స్టడీస్, ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ సంతోష్ కుటుంబంలో సమాధానం, బ్రదర్ దీపక్ శోధనలు జయించి ఆత్మీయంగా ఎదుగునట్లు, కెరీర్ మరియు కుటుంబం, స్నేహితుల రక్షణ కొరకు ప్రార్థించండి

**హుజూరాబాద్:** ప్రస్తుతం కాంటాక్ట్‌లో ఉన్న స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ కొరకు, అందరి కాపుదల బట్టి స్తుతించండి

ఇయర్ ప్లాన్, క్రమంగా ఇజియఫ్ జరుగునట్లు, యంపిసిలు ప్లాన్ చేయునట్లు, క్రమంగా కాంట్రిబ్యూషన్ పంపునట్లు, ఓపెన్ హోమ్, నూతన గ్రాడ్యుయేట్స్ మరియు అర్థవంతమైన పరిచర్య కొరకు ప్రార్థించండి

**జగిత్యాల:** కరోనా పరిస్థితిలో దేవుని కాపుదల బట్టి స్తుతించండి

అందరూ ఎక్కువ సమయం దేవునిలో గడుపునట్లు, ఇతర విద్యార్థులకు వ్యక్తిగతంగా సువార్త ప్రకటించునట్లు, సిస్టర్ సాహస తండ్రిగారి ఆరోగ్యం కొరకు, సిస్టర్ లూదియా నవీన్ కొరకు, చైతన్య, పవన్ హెల్త్ మరియు జాబ్, బ్రదర్ అరుణ్ హెల్త్ మరియు బిజినెస్, అన్ ఎంప్లాయిడ్ మరియు అవివాహిత గ్రాడ్యుయేట్స్ నిమిత్తం ప్రార్థించండి

**ఆదిలాబాద్:** విజయవంతంగా ఆన్‌లైన్‌లో జరిగిన ఎల్‌టి క్యాంప్, జిటిపి, ఆసిఫాబాద్ మరియు ఉట్నూర్ అవుట్ రీచ్‌లలో లభించిన కాంటాక్ట్స్, ఖానాపూర్, ఉట్నూర్‌లలో క్రమంగా జరుగుచున్న బిబియస్, ఆదిలాబాద్, లక్సెట్టిపేట్, మంచిర్యాల, చెన్నూర్‌లలో క్రమంగా జరుగుచున్న ఇజియఫ్ బట్టి స్తుతించండి

ఎల్‌టి కాంప్ ఫాలో అప్, మందమర్రి మరియు చెన్నూర్‌లలో పరిచర్య స్థిరపడునట్లు, నిర్మల్, ఖానాపూర్‌లో ఇజియఫ్ క్రమంగా జరుగునట్లు, ఉట్నూరులో ఇజియఫ్ కుటుంబం, జన్నారంలో నూతన కాంటాక్ట్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ బ్రదర్స్ ఆనంద్, సాగర్, ప్రశాంత్, సిస్టర్ సువర్ణ, బ్రదర్ ప్రవీణ్ జాబ్, పాలిటెక్నిక్‌లో ద్వారాలు తెరవబడునట్లు, నూతన గ్రాడ్యుయేట్ బ్రదర్ బినోద్ కుటుంబం, బ్రదర్ రాజేష్ జాబ్ మరియు పరిచర్య, ఆసిఫాబాద్‌లో ఇబియస్ క్రమంగా జరుగునట్లు, కాగజ్‌నగర్‌లో ద్వారాలు తెరవబడునట్లు, కౌతాలలోని బ్రదర్ సుమిత్ కుటుంబం నూతన కాంటాక్ట్స్ రీచ్ అగునట్లు, మంచిర్యాలలో నూతనంగా స్టార్ట్ చేసిన గర్ల్స్ ఇబియస్, అవుట్‌రీచ్ కాంటాక్ట్ సెంటర్స్ కొరకు ప్రార్థించండి

**కరీంనగర్:** డిటి క్యాంప్‌కు అటెండ్ అయిన స్టూడెంట్స్ అందరి కొరకు స్తుతించండి

ఫాలో అప్, గర్ల్స మినిస్ట్రీ, ఎల్‌టి కాంప్ ప్లానింగ్, ఈ అకడమిక్ ఇయర్‌లో ఫలవంతమైన పరిచర్య నిమిత్తం ప్రార్థించండి

**కాటారం:** ఇప్పటి వరకు దేవుని కాపుదల బట్టి స్తుతించండి

బ్రదర్ రాజకుమార్ నూతన గృహం, బ్రదర్ మధు సిస్టర్ ఇందు ఒకే స్థలంలో స్థిరపడులాగున, ఇయర్ ప్లాన్, సిస్టర్ సంధ్య పేరెంట్స్ రక్షణ, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్‌మెంట్,

గ్రాడ్యుయేట్ చిల్డ్రన్ స్టడీస్ మరియు ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి

**సౌత్ తెలంగాణ**

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. సి. హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ - సహో. వెంకస్వామి
స్టాఫ్: మహబూబ్‌నగర్ - సహో. ఓబులేసు
నల్గొండ - సహో. యన్. శ్రీనివాస్
స్టాఫ్ కో-ఆర్డినేటర్: సూర్యపేట - సహో. సుధాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్-సహో. జి. దేవేందర్, గద్వాల్

**షాద్‌నగర్:** అందరి కాపుదల, క్రమంగా జరుగుచున్న ఇజియఫ్ కొరకు స్తుతించండి

క్రమమైన ప్రేయర్ సెల్స్, న్యూ అకడమిక్ ఇయర్ ప్లాన్, సిస్టర్స్ స్టెఫి, రమాదేవి, బ్రదర్ స్టీఫెన్ వివాహాల కొరకు ప్రార్థించండి

**కోదాడ:** అందరి ఆరోగ్యం, సిస్టర్ మహిమ హెల్త్ రికవరీ బట్టి స్తుతించండి

ఈ అకడమిక్ ఇయర్ కమిటీ, ఇయర్ ప్లాన్, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ ఫ్యూచర్, బ్రదర్ జోసేఫ్, సిస్టర్ పావని, సిస్టర్ శైలజ వివాహాలు, సిస్టర్ త్రివేణి బ్రదర్ సంజీవరావ్ జాబ్ ప్రిపరేషన్, సిస్టర్ హేమలత బ్రదర్ కొండలరావ్‌ల కుటుంబం, చైల్డ్, జాబ్ మరియు ఫైనాన్సియల్ నీడ్స్, సిస్టర్ మహిమ బ్రదర్ రాజుల కుటుంబం మరియు జాబ్స్, సిస్టర్ యశోద ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి

**సెంట్రల్ తెలంగాణ**

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. వై సత్యవేలు
రంగారెడ్డి - సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్: హైదరాబాద్ - సహో. కె. గాబ్రియేల్
రంగారెడ్డి - సహో. అప్పారావ్
కూకట్‌పల్లి - సహో. జి. సందీప్
స్టాఫ్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. రాజ్ కుమార్
గ్రాడ్యుయేట్ హెల్పర్స్: రంగారెడ్డి
సహో. బి. రామకృష్ణ, హైదరాబాద్

**కూకట్‌పల్లి:** అందరి కాపుదల, క్రమంగా జరుగుచున్న బిబియస్, జెయన్‌టియు గర్ల్స్ ఇబియస్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సౌజన్య, ఫీబేల వివాహాల బట్టి స్తుతించండి క్రమంగా మరియు అర్థవంతంగా జరుగుచున్న ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహం మరియు కెరీర్ సెటిల్మెంట్, రానున్న అకడమిక్ ఇయర్‌లో మినిస్ట్రీ, సిస్టర్ గ్రేస్ తల్లిగారు పక్షవాతం నుండి పూర్తిగా కోలుకొనునట్లు ప్రార్థించండి

**బిహెచ్ఇఎల్:** బ్రదర్ సాలుబాబుకు దేవుడు అనుగ్రహించిన కుమార్తెను కొరకు, బైబిల్ స్టడీలో జాయిన్ అయిన స్టూడెంట్ మరియు ఆన్‌లైన్ గర్ల్స్ బైబిల్ స్టడీస్, బ్రదర్ జోషి కుటుంబం క్షేమంగా ఒంగోలునకు చేరుటను బట్టి స్తుతించండి

బ్రదర్ సాలుబాబు కుమార్తె ప్రిమెచ్యూర్ బేబి, సిస్టర్ అనిత సుఖ ప్రసవం, కాన్సర్‌తో బాధ పడుచున్న (బ్రదర్ ఓబులపతి గారి వదిన) సిస్టర్ ప్రేమలత ఆరోగ్యం, ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్ కొనసాగునట్లు, దయాలసిస్‌పై ఉన్న బ్రదర్ అలెక్ విక్టర్ గారి ఆరోగ్యం కొరకు, తమ తండ్రిని కోల్పోయిన సిస్టర్ డెన్సి కుటుంబ ఆదరణ నిమిత్తం ప్రార్థించండి

**ఓయు జోన్:** బ్రదర్ దేవరాజు కుటుంబం పట్ల దేవుని కాపుదల, బ్రదర్ సజ్జన్ కుటుంబం క్షేమంగా హైదరాబాద్ రీచ్ అయ్యినందుకు, సిస్టర్ ప్రవల్లికకు దేవుడు అనుగ్రహించిన జాబ్‌ను బట్టి స్తుతించండి

బ్రదర్ దేవరాజు కుమారుడు జెఇఇ ఎగ్జామ్, కుమార్తె బిటెక్ 4వ సెమ్ ఎగ్జామ్, బ్రదర్ సజ్జన్ కుటుంబ ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ పీటర్ వివాహం, బ్రదర్ నెల్సన్ జాబ్ మరియు ఆరోగ్యం, సిస్టర్ ప్రవల్లికకు నూతన ఉద్యోగంలో దేవుని గైడెన్స్, గృహాలలో ఉన్న సీనియర్ స్టూడెంట్స్ అందరి కొరకు ప్రార్థించండి

**ఇబ్రహీం పట్నం:** స్టూడెంట్స్ డిటి, ఎల్‌టి, సియంటిసిలకు అటెండ్ అయినందుకు, కొందరు స్టూడెంట్స్ పరిచర్యను అడాప్ట్ చేసుకున్నందుకు, గురునానక్ కాలేజీలో ఇబియస్ ఇంగ్లీష్ బిబియస్‌గా మారినందుకు స్తుతించండి

సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో బిబియస్ క్రమంగా జరుగునట్లు, అందరి ఆత్మీయ ఎదుగుదల, క్రమమైన యంపిసిల కొరకు, బ్రదర్ రాము గ్రాడ్యుయేట్ కుటుంబం కొరకు, ఇబ్రహీం పట్నంకు కొన్ని గ్రాడ్యుయేట్ కుటుంబాలు వచ్చునట్లు ప్రార్థించండి

**ఘటకేసర్:** అందరి కాపుదల, జరుగుచున్న ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, అందరి క్వయిట్ టైం, బ్రదర్ స్వామిలలిత చిల్డ్రన్ రక్షణ నిమిత్తం ప్రార్థించండి

**బోయినపల్లి:** బ్రదర్ ఎలీషా సిస్టర్ సౌజన్యల వివాహాన్ని బట్టి స్తుతించండి

యంపిసి సెల్స్ క్రమంగా జరుగునట్లు, సిస్టర్ ఎలీనా బాబీ సుఖప్రసవం నిమిత్తం ప్రార్థించండి

..................................................








ఫోకస్

# Karimnagar

## Hi...



I am one of the most beautiful and fastest growing cities of Telangana State. I am blessed with good infrastructure, bustling shoping malls, great water pools (Lower Maneru dam), eye-catching gardens and parks (Deer park and Ujjwala). A new, innovative IT tower about to be launched is the latest feather in my cap. The multispecialty health care centers in the city are a boon to many from the surrounding districts.

I am situated at the junction of many major towns of Telangana State- Nizamabad to Warangal, Warangal to Mancherial, Mancherial to Hyderabad. I was selected as one of the smart cities by the Central Govt. In olden days, I was known as Elagandala. I was ruled by Kannada kings and was part of the great Satavahana empire. During the reign of Nizam kings, my name was changed as Karimnagar. Wow!



More then 80,000 students come to me from various parts of the nation to study in diverse regular curriculums, to develop their skills, to prepare for competitive exams and so on. I have 1-University (Satavahana), 8-PG colleges, 25-Degree colleges, 48-Junior colleges, 6-B.Ed colleges, 6-Engineering, 4-Polytechnic, 2-ITI, 2-Medical colleges, 3-Pharma colleges and 28-Professional colleges. It's more like an educational hub with more than 130 colleges so students love to come to me.

### Story of UESI at Karimnagar

Before 1983 there were some people like Mr.K.Y.Prakash Rao (R/o. Christian Colony, KNR) & Mr.B.Vidyasagar, (R/o. Wgl. working for Irrigation Dept) who used to meet and pray frequently for the students in various campuses at Karimnagar. After that, during 1983 & 1984 summers a few gospel evenings and half a day retreats were conducted for the church youth by the EGFs of Hyderabad and Warangal. Simultaneously a month long open air Gospel Evenings were conducted. These event were conducted by the "International Gospel Singing Team" led by Bro.Sam of USA. As a result of these 2 Gospel efforts nearly 20 Students accepted the Lord Jesus as their personal savior. Unfortunately, there wasn't a regular fellowship for spiritual growth of these students. But, by the grace of the Lord, Mr. Prakash Rao took initiative and talked to the UESI members of Warangal to start a regular BBS at Karimnagar. Later on, it was led by Prof.P.Anand Raj for one full academic year 1984-85. Students used to meet in Mr.G.Sam Pavan Kumar's residence at Christian colony, Karimnagar. After one year the Lord

has raised few Bible Study Leaders among them and as the members increased, they conducted 2 BBS cells in Mr. Sam's residence for boys and Ms.M.A.Percis' residence for girls. The following members were there in the first batch of ICEU, Karimnagar

1.Mr.K.S.Sunil Kumar, 2.Mr.G.Sam Pavan Kumar, 3.Mr.G.Emmanuel Madhuker, 4.Mr.Devaiah David, 5.Ms.M.A.Percis, 6.Ms.M.A.Blessie, 7.Ms.Ch.Ruth Sonia, 8.Ms.K.Mary Swarna Priya, 9.Ms.G.Hepsibah, 10.Ms.B.Victoria.

Few months later

Ms.Ch.Mary Magdalena, Ms.Ch.Daisy Sunalini and Ms.M.A.Mercy also joined.

Students were blessed by 2 Open homes of Mr.G.D.Bhaskar Rao and Mr.M.J.Aashirvadam with their open hearts to the student's ministry. Since then, God has been continuously blessing and leading the ministry among college students. Many staff were based here and they toiled for the students and graduates

Mr.B.J.Lazarus family, Mr.Apparao family, Mr.Thukaram, Mr.Srinivas family and Mr.Mohan family.

And few more staff - Mr.B.P. Francis from Mahabubabad, Mr.Venkat from Kazipet, Mr.Pullanna family and Mr.Subha Rao family from Godhavarikhani also served here.

UESI-TS had set Karimnagar town as focus area for 2019-20 acadamic year. This year God has blessed us with 18-students. 3-families, 3-single graduates are serving among students. God has opened doors to start bible study for Satavahana University students. We conducted a Christmas function within the campus for the first time with the help of faculty. He enabled us to put efforts for two gospel evenings, five Christmas functions to sow the seed.

## Opportunities

Karimnagar is an educational hub. All kinds of job opportunities are here especially in teaching field. So any graduate with a vision for student ministry can come and settle here.

Many hostels are available for students. The harvest is plenty but workers are few, we are looking for committed graduates to join with us in this field.

## Pray for Karimnagar EU



1.To start BBS for engineering students.

2.Ministry in Satavahana university to be established

3.Students may understand and work according to the vision.

4.God may extend His grace to us.

5.God may strengthen EU and EGF committees to work effectively.

- **N.Mohan**, Staff, N.T. Region





కథానిక

# కరోనా కాలానికి కావాల్సిన సువార్త

రోడ్డంతా నిర్మానుష్యంగా ఉంది. షాపింగ్ మాల్స్, హోటల్స్ అన్నీ మూత పడ్డాయి. టైం మధ్యాహ్నం ఒంటిగంట అవుతుంది. ఎండ చాలా తీవ్రంగా ఉంది. బయటికెళ్ళి సరుకులు తీసుకురావాలంటే అమ్మ ఇదే సమయం ఇష్టపడుతుంది. ఎందుకంటే జనం ఉండరు. ఒకవేళ గాల్లో కరోనా వైరస్ ఉంటే కూడా ఈ ఎండకి మాడి మసై పోతుందని ఆమె నమ్మకం.

ఎప్పుడు నాన్ననే బయటికెళ్ళి అన్నీ తెస్తాడు గాని, రెండు నెలల నుండి ఇంట్లోనే ఉండబట్టలేక అమ్మనాన్నల్ని బ్రతిమిలాడి బండి తీసుకొచ్చా సరుకులు తేవడానికి. అసలు నేనొచ్చింది హైదర్‌గూడ సేంటర్‌కేనా? ఇసుకేస్తే రాలనంత జనం ఉండాల్సింది... ఏంటి ఇలా వెల వెలబోతుంది అని ఆలోచిస్తూ మాస్క్ సర్దుకున్నా. బయటికి వచ్చేముందు అమ్మ బోలెడు విషయాలు మరి మరి చెప్పింది. దుకాణంలో ఇచ్చిన చిల్లర డబ్బులు వేసుకోవడానికి ఒక పాలిథిన్ కవర్ కూడా బ్యాగ్‌లో పెట్టింది. చేతులకి గ్లోవ్స్, ముక్కుకు మాస్క్, తలకి హెల్మెట్, కాళ్లకి సాక్సులు, షూ్యస్... పొడుగు చేతుల చొక్కా ఎక్కడ ఖాళీ లేకుండా పూర్తిగా ముసుగులో ఉన్నట్టే నేను. ఇవన్నీ చాలా ఇబ్బందిగాను... ఎప్పుడెప్పుడు వీటన్నిటిని తీసేయాలనే చిరాకుగా ఉంది. సామాజిక దూరం పాటిస్తూ లిస్టులోని సరుకులన్నీ తీసుకొని బిల్ వేయించి బయటికి వచ్చా! దాహం చంపేస్తుంది... ఏదైనా కూల్‌డ్రింకు తీసుకుని త్రాగాలన్న నా బలమైన కోరికను ప్రక్కన పెడుతూ త్వరగా ఇంటికి వెళ్లి చల్లని నీరు తాగుతానని మనసుకు సర్ది చెప్పా. అమ్మో! అమ్మ వెంటనే తాగనివ్వదు. నేను వేసుకున్న బట్టలు తీసి వాషింగ్ మిషన్‌లో వేసిన తర్వాతే నీళ్ళు తాగడానికి పర్మిషన్.

సరుకులను బయటే కొద్ది గంటలు ఎండలో ఉంచి లోపలికి తెచ్చాక అన్నీ సర్ఫ్ నీళ్లతో తుడిచి, ఆరబెట్టి స్టోర్ చేస్తుంది. కూరగాయలైతే పసుపు, ఉప్పు నీళ్లలో నానబెట్టి రెండుసార్లు కడిగి ఆరబెట్టి ఫ్రిజ్‌లో పెడుతుంది. ఈ కరోనాను ఎప్పుడు తీసేస్తావు, నాకు ఈ అవస్థ ఎప్పుడు తప్పుతుంది దేవా! అని అనుకుంటుంది పాపం అమ్మ.

ఇలా ఆలోచిస్తూ బ్యాగ్‌ను బైక్‌కు తగిలిస్తూ ఉంటే ఉన్నట్లుండి జనాలు వెళ్తున్న సవ్వడి. తల పైకెత్తి చూస్తే ఏముంది వార్తల్లో విన్నట్టుగా వందలకొద్దీ వలస కూలీలు. తలపై మూటలు... చిన్న పిల్లల్ని కూడా నడిపిస్తూ ఎండను కూడా లెక్క చేయకుండా ఎలాంటి మాస్కులు లేకుండా వెళ్తున్నారు. వాళ్లలో కొందరికి చెప్పులు కూడా లేవు. పిల్లలు లాక్కొని వెళ్తున్నంత స్పీడ్‌గా నడిపిస్తున్నారు. భోజనపు వేళ ఇది... వీరికి భోజనం ఎవరు పెడతారు? దాహం ఎవరు తీరుస్తారు? ఒకవేళ కొనుక్కొని తిందామన్నా ఏమి దొరకవు కదా! ఎందుకో మనసు చివుక్కుమంది. మొన్న చూసిన వీడియో ఒకటి హఠాత్తుగా గుర్తొస్తుంది. ఆకలికి తట్టుకోలేక రోడ్డు మీద ఏ వాహనం కిందనో పడి చచ్చిన కుక్కను ఒకరు తినే ఆ దృశ్యం... కడుపులో చెయ్యి పెట్టి తిప్పినంత వికారం, వాంతి వచ్చిన భావన కలిగింది నాకు. అంతకంటే ఎక్కువగా బాధ కలిగింది. ఇలా ఆలోచిస్తూ వారి వైపు చూస్తూ ఉంటే నా ఆలోచనలకు భంగం కల్గిస్తూ సెల్ మోగింది. అమ్మ... ఫోన్ తీయకుండానే బైక్ స్టార్ట్ చేశా.



వద్దంటే బయటికి వెళ్లాడు... వచ్చినప్పటినుండి మౌనంగా ఉన్నాడు. సరిగా భోజనం కూడా చేయలేదు... ఎండ దెబ్బ తగిలిందా? లేక ఇంకేమైనా? అంటూ అమ్మ నాన్నతో మాట్లాడుతున్నవి నా చెవినపడ్డాయి. ఏమి మాట్లాడకుండా వెళ్లి పడుకున్న. ఆయన వారిపై కనికరపడి వారు సొమ్మసిల్లి పడిపోతారేమో? అని వారికి భోజనం పెట్టమని చెప్పాడు. వారిపై జాలిపడిన వాడే నిజమైన పొరుగు వాడని ఇంకొకచోట చెప్పాడు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని మరొకచోట చెప్పాడు. ఈ మాటలన్నీ నా చెవుల్లో గింగురుమన్నట్టుగా వినిపిస్తున్నాయి.

విద్యార్థుల మధ్య పరిచర్య చేసి వారిని ఆయన శిష్యులుగా చేయడం 'దేవుడు నాకిచ్చిన దర్శనమే' అది ముమ్మాటికీ నిజం. అంతమాత్రాన మడి కట్టుకొని కూర్చోవాల్సిన అవసరం లేదుగా. ఈ కరోనా కాలంలో నేను చెప్పవలసిన సువార్త ఆయన ప్రేమను ఇతరులకు చూపించడమే. జాలిపడి చేయదగినంత సహాయం చేయడమే. ఉపన్యాసాలు విని మారుమనస్సు పొందే రోజులు పోయాయి. ఎదుటి వారి అవసరాలు గుర్తించడం, సానుభూతి చూపించడం, అవసరాలు తీర్చడం అని ఎవరో లోపల బోధిస్తున్న అనుభూతి కల్గింది. దేశం కోసం దేశ ప్రజల కోసం ఇంకా భారంగా ప్రార్థించాలన్న తలంపు కల్గింది. ఇలాగైనా ఈ కష్టకాలంలోనైనా నా దేశ ప్రజలు 'మమ్మల్ని రక్షించే దేవుడవు నీవే' అంటూ ఆయన వైపు తిరగాలి. ప్రతి మోకాలు ఆయన ముందర వంగాలి... ప్రతి నాలుక ఆయన స్తుతించాలి. వారి గురించి ప్రార్థిస్తూ, చేయదగిన సాయం చేయడం, వారికి మేమున్నామన్న భరోసా కల్పించడంకన్నా ఏమి కావాలి? దేవుని ప్రేమను ఈ విధంగా చూపడం సువార్త కాదా?


వారు చేసుకున్న వెండి, సువర్ణ విగ్రహాలు పారేసి కొండ గుహల్లో దాక్కునే దుర్భరమైన పరిస్థితులు వారికి రాకముందే నిజమైన దేవుడు యేసు క్రీస్తు అని తెలుసుకోవాలి. ఆయన ద్వారానే తప్ప మోక్షం లేదని ప్రజలందరూ గుర్తించాలి.

ఏదో గుర్తొచ్చి స్పీడ్‌గా మంచం పైనుండి లేచి నాన్న దగ్గరకు వచ్చి, నాన్న మనం కూడా చర్చి వాళ్లతో కలిసి వలస కూలీలకు, లేవలేని ముసలి వాళ్లకు భోజనం తయారు చేసి పెడదాం నాన్నా అన్నాను. నాన్న ఎగాదిగా చూసి నవ్వుతూ ఓకే అన్నాడు. మనసు దూదిపింజలా సంతోషంతో ఎగిరింది.

**– శ్యామలా కృపారావు,** ఎ.జి. జోన్.

★★★★★★★

# MY STORY



I was born and brought up in a good Christian family. My birth is not an ordinary one. I'm a prayer answered child to my parents. At the age of 6months, I fell from a stair-case and became complete unconscious. Everyone who felt cold to the touch of my body thought I'm dead. Everyone started weeping. Then my parents took my body into the room, they lifted me up to the Lord and cried for the miracle to happen. The moment they ended their prayer, I slowly started breathing. This is why I've said that I'm a prayer answered child.

Since my parents were attached to UESI ministry from their student age, hopefully this helped me to grow in God from my childhood. Also, this helped me to attend many camps and conferences along with my parents. Undoubtedly it was a good growing for me.

When I entered teen, what let me down from my spiritual life is my bad company. This made me show more interest on the world than on the God. Uninterestingly and for namesake I used to pray and read the Bible. At that time on seeing my lifestyle, my parents thought I would become worse if I have the same living. So, they made me join in hostel in Vijayawada. But I'm not at all happy with it. Ten days passed by, but I didn't had a talk with my parents because I'm in so anger with them. All the ten days I was in pain and I didn't open my bible because of fear about what other people think if I do.

On the 11th day when I made a call to my dad, the first question he asked is "Have you read the Bible?" that word, literally tore me apart and left me speechless. I cried a lot and from that day, I never missed praying, reading and meditating (Quiet Time) word of God irrespective of the place and the people I'm in living in. I'm glad that I regained my original state.

By Gods grace I'm moving forward in his favor. I've successfully completed my 9th grade and 10th grade with 10 points. Also, I got succeeded in my 12th standard with the top grade. I can truly say that my fear towards God carried me this long.

My aim is to pursue my degree in IIT. It was mine and my parents' prayer since years. Unfortunately, I didn't get into IIT. God gave me seat in CIVIL Engineering in NIT Warangal. I was completely in vain and was not happy with what I got. But my dad kept on praising God for what he gave me. At first, I didn't know what's Gods purpose in letting me join in NIT Warangal. What all I believed is God's plans for my life are different.


After joining in NIT, truly I came to know what Gods wonders are. Believe me; God already placed his people for me in NIT before I joined there. I was amazed to know that one of the deans (CIVIL Dept.) and my dad met together in a camp just before 6 months I joined. Also, my senior EU brothers were from CIVIL Dept and my I came to know that my sister (Family Friend) is pursuing PhD in the same campus. I'm sure that God arranged them just for me to guide and lead me spiritually and mentally. By this I clearly understood that it's Gods leading and Gods planning in joining NIT Warangal. God has made my life to serve with his people in the campus.

I just want to tell someone who's reading this and is going through the same situation as I did – GOD who blessed me will bless you too. Never lose hope. You're a work in progress.

- **Joshua**, NIT Warangal

♦♦♦♦♦♦♦♦♦♦♦

# పెద్దవాడు
## చెడ్డవాడు కాదు లే!



అప్పుడు సమయం ఉదయం 05:45 అవుతుంది. కొందరు వ్యక్తుల మధ్య జరుగుతున్న సంభాషణ ఈ విధంగా కొనసాగింది.

**ఒక వ్యక్తి:** ఈ పాల వాడికి సమయం పాటింపు అసలే లేదు. ఒక రోజు ఐదున్నరకి వస్తే, ఇంకో రోజు ఆరున్నర, మరొక రోజు ఏడు. అతడిష్టమే ఇష్టం.

**మరో వ్యక్తి:** మొన్న అయితే మరీ ఏడున్నరకు వచ్చాడు.

**మూడో వ్యక్తి:** అది సరే, అదిగో అలా వస్తున్నాడే ఆ వ్యక్తిని చూడండి. ఈ మధ్య మన కాలనీలో అదిగో ఆ ఎదురింటిలో కనబడుతున్నాడు.

**మొదటి వ్యక్తి:** చూడడానికి చదువుకున్న వాడిలా, ఏదో ఉద్యోగం చేసి రిటైరయిన వాడిలా ఉన్నాడు.

**రెండో వ్యక్తి:** ఒక వేళ ఉదయం ఐదు ఐదుంపావుకల్లా చూస్తే, ఈ వ్యక్తి చక్కగా వాకింగ్ చేస్తూ, ఈ పక్కనే ఉన్న పార్కులో కొంత వ్యాయామం చేస్తూ కూడా కనబడతాడు (కాని వాళ్ళకేం తెలుసు ఆ కొత్త వ్యక్తి అంతకు ముందే ఉదయం నాలుగు గంటల నుండి నాలుగున్నర వరకు దేవుని వద్ద మౌన ధ్యాన సమయం కూడా గడుపుతాడని, మార్కు 1:35).

**మూడో వ్యక్తి:** అరెరే! ఏడున్నర ఎనిమిదైతే, ఆ ఇంటి ముందు ఈయనే చీపురుతో ఊడుస్తూ, బకెట్‌తో నీళ్ళు పోస్తూ శుభ్రం చేస్తూ ఉంటాడు. నేను ఆ ఇంటి వాళ్ళు ఎక్కడోనుంచో భలే పని మనిషిని తెచ్చారే! అనుకుంటున్నా!

అందులో ఒకతను పని మనిషి అయితే కాకుండొచ్చు... ఎందుకంటే మొన్న ఉదయం పాల దగ్గర ఎదురుపడితే గుడ్ మార్నింగ్ అండీ అన్నాడు. చూస్తే మెడలో బంగారు గొలుసు కూడా ఉంది.

ఇంకొకతను–ఇతను ముందొచ్చినా, తొందరపాటు లేకుండా, వెనుక వచ్చినవాళ్లు ముందు పాలు పట్టుకు పోతున్నా, సర్దుబాటు చేసుకొని ఓపికతో ఉండి పాలు పట్టుకు పోతుంటాడు (మత్తయి 7:12). ఆ పాలతను కూడా ఇతన్ని పక్కనపెట్టి మనలాంటి సీనియర్స్‌నే ముందు పిలిచి పాలు పోస్తుంటాడు. ఈయన మాత్రం మాట్లాడడు అని ఇంకొకతను తన అనుభవం చెప్పాడు. అందులోనే మరోకతను, చూస్తే పెన్షనర్‌లా ఉన్నాడు కాని మొన్న ఒకటవ తేదీన పాల వాడికి రెండు వేల రూపాయల పాల బిల్లు అడగకముందే ఇచ్చేస్తున్నాడు (లేవి 19:13). పాల వాడేమో గుడ్లు పెద్దవి చేసి చూస్తున్నాడు. డబ్బులు ముందే ప్రాంప్ట్‌గా ఇచ్చినా పాల వద్ద మాత్రం తనకే ముందు పాలుపోయాలని దబాయింపులు మాత్రం లేవు. తను గుర్తించాలనే ఆదుర్దా. డంబాచారాలు లేవు. ఇంతలో పాలవాడు రానే వచ్చాడు. అందరూ పాలు పోయించుకుంటున్నారు. వాళ్లు అందరూ ఏ వ్యక్తి గూర్చి ఐతే మాట్లాడారో అతను కూడా దగ్గరగా వచ్చి తాను పాలు పాలు పోయించుకొని వెళ్ళిపోయాడు.

వాళ్ళ ఇంటికి చేరుకోగానే, ఒకావిడ ఏమిటండీ ఇంత ఆలస్యం అని అడిగింది. కారణం చెప్పా. ఆవిడతో కూడా ఆ కొత్త వ్యక్తి గురించి ప్రస్తావించాడు. అప్పుడు వాళ్ళవిడ తాను చూసింది, విన్నది తన భర్తతో పంచుకుంది. ఆయన రిటైరయిన ఒక బ్యాంక్ ఆఫీసరట. ఏదో పనిమీద ఆ ఇంటావిడ వెళ్లేసరికి. వాళ్ళింట్లో ఆయనే అంట్లు కూడా తోముతున్నాడట! ఆ ఇంట్లో ఎవరెవరు ఉంటున్నారు అని మాట్లాడుకుంటుంటే, వాళ్ళ అబ్బాయికి కూడా ప్రస్తుతం

ఈ ఊళ్ళోనే బ్యాంకులో ఉద్యోగం. ఆయన కోడలు ఇద్దరు చంటి పిల్లల తల్లి. ఆ ఇంట్లో ఆయన భార్య కూడా ఉంది. ఆమె కూడా ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైరయ్యింది. అయినా ఈయన మాత్రం వాళ్ళెవరితో పోటీ పడకుండా ఇంట్లో బయటా శుభ్రం చేయడం, అంట్లు తోమివ్వడం ఈ కరోనా కాలంలో పనిమనిషితో పని లేకుండా, పిల్లల్ని పంపకుండా తానే మాస్క్ తగిలించుకుని కాలనీ గేట్ వద్దకు వెళ్ళి, కూరలు పండ్లు తేవడం–తెచ్చిన వాటిని బయటే శుభ్రంగా కడిగి ఆరబెట్టి ఇంట్లోకి తేవడం విసుగూ విరామం లేకుండా చేస్తుంటాడు అంది.

ఇక చంటి పిల్లల విషయానికొస్తే వాళ్లు మేల్కొని ఉంటే చాలు వాళ్ళ అమ్మానాన్నలు కాదుగాని తాత, తాత లేకపోతే నానమ్మ. పిల్లల్ని కూడా ఎంతో ఓపికతో చూసు కుంటారు ఆ వృద్ధ దంపతులు. ఇంకో విషయం ఏమిటంటే ఆ ఇంటి అద్దెలో సగం తన పెన్షన్ డబ్బుల్లో నుండి కడతారట. ఇంకా కిరణం గట్రా తేవడానికి కూడా కొంత మొత్తం ఖర్చు చేస్తాడట.

వాళ్లావిడ కూడా కోడలికి పెద్దగా పని చెప్పదు, తానే దాదాపు వంటింటి పని అంతా చూస్తుంది. ఇతడు భార్యకు సాయంగా, అండగా ఉంటాడు.

మొన్న ఒక రోజు వాళ్ళ ప్రక్కనే ఉన్న మా స్నేహితుడితో నేను మాట్లాడుతున్నప్పుడు, వీళ్ళు ఆ ఇంట్లోకి వచ్చిన దగ్గర్నుండి, ప్రతిరోజు రాత్రి కుటుంబం అంతా చక్కగా కలిసి పాటలు పాడటం, భోజనం చేయడం చేస్తారట. వాళ్ళు క్రిస్టియన్స్ అని విన్నాను.

రోజు రాత్రి పూట చంటి పిల్లలు, కొడుకు కోడలూ, పెద్దావిడా, ఆయన అందరూ కలిసి భోజనం చేస్తూ, బైబిల్ చదువుతూ, పిల్లలతో కూడా కొన్ని చక్కని మాటలు వచ్చీరాని మాటలతో పలికిస్తూ, ప్రార్థనలు చేస్తూ, ఆనందంతో, సంతోషంతో సమయం గడుపుతూ ఉంటారట. ఆ తర్వాతే భోజనాలకు లేస్తారట.

"పగలంతా ఈ పెద్దాయన పని మనిషా అని అనిపించినా, ఆ ప్రార్థనా సమయంలో మాత్రం అయనే ఆ ఇంటి బాస్ అని అనిపిస్తుందని" అంటుంది మా ఫ్రెండ్. ఆ సమయంలో నాయకత్వం అంతా పెద్దాయనదే! కొడుకు కోడలు, భార్య అందరూ, సలహాల కోసం ఆయనతోనే సంప్రదింపులు జరుపుతారు. ఆయన మాటలు, సూచనలు అందరూ పాటిస్తారు. అప్పుడు ఆ పెద్దాయన్ను చూస్తుంటే ఈయన సేవకుడా, యజమానియా అనిపిస్తుంటుందట (తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును అని బైబిలు చెప్పినట్లు, మత్తయి 23:12).



వాళ్ల మధ్య ఐక్యమత్యం, ఒకరిపట్ల ఒకరికి ఉన్న సుముఖమైన వైఖరి మిగతా చోట్ల అంటే మనకు తెలిసిన కుటుంబాల్లో చాలా తక్కువ అని వాళ్ళ స్నేహితురాలు చెప్పినట్లు వాళ్ళవిడ ఆ వ్యక్తుల్లో ఒకరితో మెప్పుకోలుగా చెప్పింది.

పాలు పోయించుకున్నప్పుడు మాట్లాడుతున్న వ్యక్తుల్లో ఒకరిద్దరు సాయంత్రం సెక్యూరిటీ ఉంటున్న గేటు వైపు వెళ్ళినప్పుడు యధాలాపంగా సెక్యూరిటీ గార్డ్‌తో మాట్లాడుతున్నప్పుడు, ఈ పెద్దాయన ప్రస్తావన వచ్చింది. అప్పుడు ఆ సెక్యూరిటీ అతను, ఈ పెద్దాయన రిటైరయిన ఆఫీసర్ అని ఆయన నిరాడంబరత చూసి ముందుగా మేము పని మనిషేమో అనుకున్నామని, ఆయన ఊడుస్తుంటే, కడుగుతుంటే... గేటు వద్దకు పండ్లకు, కూరగాయలకు వచ్చినప్పుడు మాట తీరు, పలకరింపు (కొలొస్స 4:6) ఎంతో హుందాగా ఉన్నట్లు చెబుతున్నాడు.

పైగా ఆయన పండ్లు తీసుకున్నప్పుడల్లా మాకు కూడా కొన్ని పండ్లు ఇచ్చి వెళ్తూంటాడు. పండ్లు, కూరగాయల దగ్గర అ చిల్లర కోసమో, బేరం చేసేటప్పుడు ఎప్పుడు వాళ్ళతో తగువులాడుతున్నట్లు మేము చూడలేదు (మత్తయి 12:19).

సెక్యూరిటీ అతను మాట్లాడుతూ మన కాలనీ సఫాయి వాడు ఆ పెద్దాయన. తన ఇంటికి తీసుకెళ్లామని పళ్ళు ఇస్తుంటాడని, అప్పుడప్పుడు కొంత డబ్బు సహాయం చేసే వాడని, అలా డబ్బులిచ్చేటప్పుడు "నీకేమైనా బీడీ, తంబాకు, తాగుడూ అలవాటు ఉందా" అని అడిగేవాడిని లేదంటేనే సహాయంగా కొంత డబ్బు ఇచ్చాడని చెప్పాడు సెక్యూరిటీ అతను. చివరిగా సెక్యూరిటీ అతను వాళ్ళని ఒక క్రిస్టియన్ కుటుంబం అని చెప్పాడు.

దాంతో విన్నవాళ్లకు ఆ పెద్ద మనిషి వ్యక్తిత్వం ఆయన ప్రాక్టికల్ లైఫ్ మీద, క్రైస్తవ్యం మీద గౌరవంగా అనిపించింది. ఆపై పెద్దాయన కనిపించినప్పుడు వాళ్ల పలకరింపులో గౌరవం పెరిగింది, వ్యక్తిపై గురి కుదిరింది.

ప్రియ చదువరీ! ఈ తగ్గింపు జీవితం ఆ వ్యక్తి యేసు క్రీస్తు ప్రభువు వారి నుండి నేర్చుకున్నదే! నీవు మంచి నాయకుడవు, యజమానివి కావాలంటే ముందు మంచి సేవకుడవ్వాలి. అది కుటుంబమైనా, ఆఫీస్ ఐనా పరిచర్య ఐనా యాజమాన్యమైన, చివరికి రాజకీయమైనా... సూక్ష్మంగా మన కుటుంబంతోనే ప్రారంభిద్దాం సేవకత్వం. ఆ సేవకత్వమే మన ప్రభువు మెచ్చే నాయకత్వం (లూకా 22:25-26).

**– జీవరత్నం,** దేవరకొండ

❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋




# కరోనా కల్లోలంలో దేవుని సంకల్పం

ప్రపంచవ్యాప్తంగా కోటికిపైగా కరోనా కేసులు, 5 లక్షలు పైగా మరణాలు చోటుచేసుకుంటున్నాయి. మన దేశంలో ఇప్పటివరకు ఐదున్నర లక్షలకు పైగా కేసులు, 16 వేల మరణాలు సంభవించాయి. అయితే ఎందుకు దేవుడు ఎలాంటి భయంకరమైన పరిస్థితుల్ని అనుమతించాడు అన్నదే ప్రశ్న. ప్రపంచాన్నే వణికిస్తున్న ఈ కరోనా మహమ్మారి గానీ, దేశాల మధ్య యుద్ధ వాతావరణం గానీ, మిడతల దండు గానీ యేసుక్రీస్తు ప్రభువు వారి రెండవ రాకడకు ముంగుర్తులుగా ఉన్నాయి కాబట్టి ఇది మొదటగా ప్రవచనాల నెరవేర్పు అని గ్రహించాలి (ప్రకటన 6:7-8, యెష 26:20, యోవేలు గ్రంథం).

రెండవదిగా, మన హృదయాలు అయన తట్టు తిరగాలని (ఆమో 4:9-10, హగ్గ 2:17), దేవుడు ఇలాంటి విపత్తులను, తెగుళ్లను పంపున్నట్లు మనకు అర్థమవుతుంది. ఎందుకంటే ఆది 6:5 లో వ్రాయబడిన ప్రకారం, "నరుల చెడుతనం భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు కేవలం చెడ్డదనియు యెహోవా చూచెను". అన్నీ సజావుగా కొనసాగుతూవుంటే మన స్వంత శక్తి, సామర్థ్యాల మీద ఆధారపడతాం. మనిషి సాధించలేనిది ఏమీ లేదంటూ దేవున్ని మరచిపోతూ, దేవుని అవసరాన్ని గుర్తెరగని దుస్థితిలో జీవిస్తూ, గర్విస్తున్నాడు ఈ ఆధునిక మానవుడు. అయితే ఈ కరోనా వైరస్ మానవుని పరిస్థితుల్ని సవాలు చేస్తూ ప్రపంచ దేశాలన్నింటిని శాసిస్తుంది. సాంకేతిక పరిజ్ఞానం, అధికారం, కీర్తి ప్రతిష్టలు, ఆస్తి అంతస్తులు ఏవీ కూడా ఈ విపత్తునుండి రక్షించలేవని అర్థమైయింది. అన్ని రంగాలతో పాటు ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయింది. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, ఎన్నో కఠిన నియమనిబంధనలు అమలుచేసిన వైరస్ వ్యాప్తి మాత్రం రోజురోజుకు విజృంభిస్తోంది. కాబట్టి ఈ నిస్సహాయ స్థితిలోనైనా తమ చెడుతనం విడిచిపెట్టి, సృష్టికర్తయైన దేవుని వైపు తిరగాలని దేవుని సంకల్పమైయున్నది.

మూడవదిగా, దేవుడు ఎల్లప్పుడు మన పరిస్థితులనే మార్చడు గానీ ఆయన మనల్ని మార్చడానికి లేక మనల్ని ప్రక్షాళన చేయడానికి ఇలాంటి పరిస్థితుల్ని కూడా వాడుకుంటాడు. పచ్చని బయళ్ళ కంటే ఎడారిలాంటి పరిస్థితులే మనకు ఎక్కువ గుణపాఠాలు నేర్పుతాయి. అయితే దేవుడు మా జీవితాల్లో ఎలాంటి మార్పును కోరుకుంటున్నాడో లేక మనం ఏఏ విషయాలలో మారాలని ఆశిస్తున్నాడో వ్యక్తిగతంగా ఈ క్రింద తెలుపబడిన

లోపాలను ఒక్కసారి యదార్థంగా గుండెల మీద చెయ్యి వేసుకొని అంతరంగాన్ని ఎరిగిన దేవుని సన్నిధిలో ఆత్మ పరిశీలన చేసుకుందాం.

1.దేవునితో మనం సన్నిహితమైన సంబంధాన్ని కల్గి ఉంటున్నామా? లేక స్మార్ట్ ఫోన్స్‌తో, ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, టీవీలతో అతిగా సాన్నిహిత్యం చేస్తున్నామా?

2.దేవుని సన్నిధిలో విరిగి నలిగిన మనస్సుతో ప్రార్థించకుండా, దేవుని వాక్యపు లోతుల్లోకి ఎదగకుండా ఆధ్యాత్మిక సోమరులంగా జీవిస్తున్నామా?

3.రక్షించబడిన తోలి దినాలలో ఉన్న మొదటి ప్రేమను వదిలి, ఈ లోకంతో స్నేహం చేస్తున్నామా?

4.యేసయ్యాలాగా, పౌలులాగా నశించిపోతున్న విద్యార్థి లోకాన్ని చూసినప్పుడు వారి పట్ల జాలితో పరితపిస్తున్నామా? లేక ఈ భౌతికపరమైన జీవనశైలితో, ధనాపేక్షతో జీవిస్తున్నామా?

5.దేవుడిచ్చిన ఆశీర్వాదాలు (ఉద్యోగం, కుటుంబం, ఆస్థి మొదలైనవి) ఆయన పనికి సహకారంగా, ఇతరుల ఆశీర్వాదంగా ఉంటున్నాయా లేక అడ్డబండలుగా, విగ్రహాలుగా మారుతున్నాయా? ఈ కరోనా సమయంలో ఎంతమందికి దేవుని ప్రేమను క్రియా పూర్వకంగా చూపించగలిగాము (దేవుడు మనల్ని దీవించిన కొలది)?

6.సజీవయాగంగా అనుదినం మన శరీరాలను అనగా మనం మాట్లాడే ప్రతి మాట, చూసే ప్రతి చూపు, ఆలోచించే ప్రతి ఆలోచన, చేసే ప్రతి పని, చేసే ప్రతి అడుగు దేవునికి మహిమకరంగా ఉంటున్నాయా? లేక మన దేహాలలో ఏ అవయవమైన క్రీస్తు బలిపీఠము దగ్గర పూర్తిగా (దహన) బలిగా అర్పించబడలేదా?

7.మన దేహాలు దేవుని ఆలయములు అని గ్రహించి పరిశుద్ధంగా జీవిస్తున్నామా? లేక అపవిత్రమైన వాటితో దేహాన్ని చెరిపే పాపంలో జీవిస్తున్నామా?

8.బహిరంగ జీవితాలు బాగానే కన్పించినా, మన రహస్య జీవితాలు ఎలా ఉన్నాయి?

9.దేవుడిచ్చిన రక్షణను భయముతో, వణుకుతో కొనసాగిస్తున్నామా? లేక విలువైన రక్షణను నిర్లక్ష్యం చేస్తున్నామా?

10.క్రీస్తు మనల్ని స్వతంత్రులుగా చేస్తే మరలా దాస్యమనే కాడి క్రింద చిక్కుకుంటున్నామా?

11.మొదట ఆత్మానుసారంగా ఆరంభించి, ఇప్పుడు శరీరానుసారంగా పరిపూర్ణులవుతున్నామా?

12.పైపైకి దీనులముగా ఉంటూ, లోలోపల లోభముతో పాపముతో నిండియుంటున్నామా? మాటలలో భక్తిని కనపరచి చేతలలో రిక్తులమవుతున్నామా? లేక నిజమైన విశ్వాస వీరులంగా జీవిస్తున్నామా?

13.కులతత్వం, ప్రాంతీయవాదం, గ్రూపిజం, అధికార దాహం ఇంకా సిలువ వేయబడలేదా?

14.క్రీస్తు మనస్సు కలిగి సేవా నాయకత్వంతో తోటి విశ్వాసులను సేవిస్తున్నామా? లేక లౌకిక నాయకత్వంతో గొప్పవాడినని తోటి విశ్వాసులను శాసిస్తున్నామా?

15.క్రీస్తు ప్రేమతో ఇతరులను క్షమించే మనస్సు కలిగి ఉన్నామా? లేక ద్వేషంతో, కోపంతో హృదయాన్ని నింపుకున్నామా?

16.దేవుని చిత్తాన్ని తెలుసుకొని దాని చేయడానికి ఎంత వెల చెల్లించడానికైనా ఇష్టపడుతున్నామా? స్వచిత్తం కొరకు, మనుషుల మెప్పు కొరకు ప్రాకులాడుతున్నామా?

17.మనం చేస్తున్న పనిని (పరిచర్యను) దేవుడు అగ్నిలో పరీక్షించినప్పుడు నిలిచేదిగా ఉంటుందా? లేక కాల్చబడేదిగా ఉంటుందా?

18.దేవుని చేతిలో పడడం భయంకరం అని గ్రహించి, ఆయన గద్దింపునకు లోబడి సరిచేసుకుంటున్నామా? లేక ఆయన కనికరాన్ని, దీర్ఘశాంతాన్ని పరీక్షిస్తూ మన హృదయాన్ని కఠినం చేసుకుంటున్నామా?

మనల్ని మనమే చూసుకున్నప్పుడు మనలో అంతా బాగానే ఉందనిపిస్తుంది గాని ఎక్స్-రే మెషిన్ లాగా, యమ్ఆర్ఐ/ సీటీ స్కానింగ్ మెషిన్ లాగా మన హృదయాంతరంగాలను పరిశోధించి, పరీక్షించగల దేవుడు మనల్ని చూస్తే మన నిజస్థితి బహిర్గతమవుతుంది. అందుకే కీర్తనలు 139:23-24లో దావీదు మహారాజు, "దేవా, నన్ను పరిశోధించి, నా హృదయమును తెలిసికొనుము. నన్ను పరీక్షించి నా ఆలోచన తెలిసికొనుము; నీకాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము - నిత్య మార్గమున నన్ను నడిపింపుము" అని ప్రార్థించడం మనం చూస్తాం.

ఏదైన ఒక పరికరం లేక మెషిన్ నడుస్తున్నప్పుడు దానిలో గుర్తించిన లోపాలను "డిఫెక్ట్ లిస్ట్" గా తయారు చేస్తారు. ఎప్పుడైతే ఆ పరిశ్రమను మరమ్మత్తులు చేయడానికి షట్‌డౌన్ చేస్తారో, ఆ సమయంలో "డిఫెక్ట్ లిస్ట్" లో ఉన్న లోపాలను సరిచేస్తారు. దానివలన ఆ పరికరాలు లేదా మెషిన్స్ ఆశించిన మంచి ఫలితాలు అందిస్తాయి. అలా కాకుండా గుర్తించిన లోపాలను సరియైన సమయంలో సరిచేయకుండా వాటిని నడుపుతున్నట్లయితే, చాలా పెద్ద ప్రమాదానికి తీవ్ర నష్టానికి దారితీస్తుంది. అదే విధంగా మనందరి జీవితాలలో ఉన్న లోపాలను (పాపాలను) దేవుని వాక్యపు వెలుగులో సరిచేసు కోవడానికి, ఆయన పరిశుద్ధ రక్తంలో ప్రక్షాళన చేసుకోవడానికి తద్వారా దేవుడు ఆశించిన ఫలభరితమైన జీవితాలను జీవించడానికి ఈ కరోనా వైరస్ లేక లాక్ డౌన్ పరిస్థితులను అనుమతించారు. 2 దిన 7:14లో దేవుడిచ్చిన అద్భుతమైన వాగ్దానం "నా పేరు పెట్టబడిన నా జనులు తమ్మును తాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదికి తమ చెడు మార్గములను

విడిచిపెట్టిన యెడల, ఆకాశము నుండి నేను వారి ప్రార్థన విని, వారి పాపములను క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును". మనల్ని మనం సరిచేసుకుంటే మన దేశానికే ఆశీర్వాదకరంగా ఉంటాం.

ఈ మహమ్మారి తొలిగిపోయిన తర్వాత మనం కూడా కీర్తనలు 119:71లో చెప్పబడిన రీతిగా "నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమపొందియుండుట నాకు మేలాయెను" అని చెప్పగలుగుతాం. మనము కేవలం వినువారంగా (చదువరులుగా) మాత్రమే ఉంటూ దాన్ని గైకొనని వారమైతే ఇసుక మీద ఇంటిని కట్టుకున్న బుద్ధిహీనుల్ని పోలినవారుగా ఉంటాం. అలాగాక మనం దేవుని వాక్యాన్ని విని, దానిని గైకొనినయెడల రాతి మీద పునాది వేసుకొనిన ఇంటిని పోలినవారమై ఈ విపత్కర పరిస్థితులలో కూడా కదిలించబడని విశ్వాసులుగా ఉండగలం.

నాలుగవదిగా, దేవుడు ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో ప్రజలకు ఆశ్రయంగా ఉంటూ వాటి తర్వాత తాను సంకల్పించిన ఉద్దేశాలను వారి ద్వారా నెరవేర్చడానికి ప్రణాళిక కలిగి ఉన్నాడు. గొంగళి పురుగు 15 రోజులు ఇబ్బందికరమైన ప్రక్రియలో కుకూన్లో ఉన్న తర్వాత అందమైన సీతాకోకచిలుకగా బయటకు వచ్చినట్లుగా, దేవుడు మనల్ని కూడా తన ఉన్నతమైన ఉద్దేశాలు కొరకు రూపుదిద్దడానికి కోవిడ్ పరిస్థితులను అనుమతించాడు. ఈ విషయాన్నీ దేవుని వాక్యం ధృవీకరిస్తుంది.

– చరిత్రలోనే మొదటిసారిగా క్వారంటైన్లో ఉన్న నోవాను అతని కుటుంబాన్ని సంవత్సరం వరకు ఆ ఓడలో ఆశ్రయమిచ్చిన తర్వాత నోవా యావత్ ప్రపంచానికే తండ్రిగా అయ్యాడు.

– యోనాకు దేవుడు మూడు రోజులు చేప కడుపులో ఆశ్రయంగా ఉన్న తర్వాత యోనా పాపంతో నిండిన 'నీనెవె' పట్టణానికి వెళ్ళి దేవునిని ప్రకటించినప్పుడు ప్రజలు తమ పాపాన్ని ఒప్పుకుని దేవుని ఉగ్రతను తప్పించుకున్నారు.

– దేవుడు పౌలుకు రోమా చెరసాలలో ఆశ్రయంగా ఉండటం ద్వారా పౌలుగారు వ్రాసిన నాలుగు చెరసాల పత్రికలు (ఫిలిప్పీ, ఎఫెసీ, కొలస్స, ఫిలేమోను) ఎంతో మందికి దీవెనకరంగా ఉన్నాయి.

కీర్తనలు 107:6,13,19,28 లలో లిఖించబడిన రీతిగా "కష్టకాలమందు వారు యెహోవాకు మొఱ్ఱపెట్టిరి. ఆయన వారి ఆపదలో నుండి వారిని విడిపించెను". దేవుడు మనల్ని సింహాల బోనులో పడవేయకుండా ఆపడు గానీ సింహాల నోళ్ళ నుండి మనల్ని రక్షిస్తాడు. అలాగే ఆయన మనల్ని శ్రమల కొలిమిలో పడవేయకుండా ఆపడు గానీ మండుచున్న అగ్నిలో కూడా ఒక్క వెంట్రుకైనను కాలిపోకుండా కాపాడుతాడు. ద్వి.కా 32:10 ప్రకారం, "అరణ్య ప్రదేశములోను, భీకరధ్వని గల పాడైన ఎడారిలోను తన ప్రజలను కనుగొని, ఆవరించి, పరామర్శించి తన కనుపాపవలె కాపాడెను.

ఈ కోవిడ్ వల్ల ఉద్యోగ విషయంలో, చదువులలో ఎన్నో ఆటంకాలు, ఇబ్బందులు అలాగే సరిగా జీతాలు రాక ఆర్థిక, మానసిక, భౌతిక ఒత్తిడులను ఎదుర్కొంటున్నాము. అయితే మనందరికి సజీవుడైన మన దేవుడిచ్చే అభయం ఏమిటంటే – ఇశ్రాయేలును కాయువాడు కునుకడు, నిద్రపోడు. కాబట్టి మన భవిష్యత్తు ఆయన చేతుల్లో సురక్షితంగా ఉంది. ఆయన మన 'మంచి కాపరి' గనుక గాఢాంధకారపు లోయలో మనము సంచరించినను ఏ అపాయమునకు భయపడకుండా, కృంగిపోకుండా మరణ భయంతో నిరీక్షణ లేని ఇతరులకు సువార్తను తెలియజేయాలి.

మోషే పిల్లవానిగా ఉన్నప్పుడు జమ్ముపెట్టెలో నీళ్ళ మీద తేలియాడుతూ ప్రవాహంలో కొట్టుకునిపోతున్నప్పుడు సహితం దేవుని కాపుదల, భద్రత, ఖచ్చితమైన సమయాన్ని చూచినప్పుడు నాకర్థమైన విషయం ఏమిటంటే "దేవుడు మన జీవితాల్లో సంకల్పించిన ఉన్నతమైన ఉద్దేశాలు నెరవేర్చబడేవరకు ఎలాంటి విపత్కరమైన పరిస్థితులలోనైనా, పెను తుఫాను లాంటి అపాయాలలోనైనా మనల్ని సజీవులుగా నిలపెడతాడు. ఎందుకంటే సమస్త సృష్టి, పరిస్థితులు తన ఆధీనంలో ఉన్నాయి గనుక ఈ కోవిడ్లో ఆయనను నమ్మి, ఆయనకు విధేయత చూపెడదాం. అయితే మనం దేవుని బిడ్డలంగా, బాధ్యతాయుతమైన పౌరులంగా కరోనా విషయంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి, నియమ నిబంధనల్ని అనుసరించాలి.

## ముగింపు

కాబట్టి దేవుని రాకడ సమీపంగా ఉందని గుర్తెరిగి మన హృదయాలను ఆయన తట్టు త్రిప్పి మన జీవితాలలో దేవుడు చూపిస్తున్న పాపాల్ని సరిచేసుకుని మనల్ని మనం ప్రక్షాళన చేసుకుందాం. కోవిడ్ పరిస్థితులలో ఆయన మనకు ఆశ్రయంగా ఉన్నాడని, ఈ కష్టతరమైన పరిస్థితుల గుండా తీసుకుని వెళ్తూ, తన ఉన్నతమైన ఉద్దేశాలు నెరవేర్చడానికి భవిష్యత్ ప్రణాళికలు మన పట్ల కలిగి ఉన్నాడని నమ్ముదాం. ఏ సాంకేతికతతో అయితే సాతానుడు విద్యార్థి లోకాన్ని పాడుచేస్తున్నాడో, అదే సాంకేతికతని సరియైన విధంగా ఉపయోగిస్తూ అనేకుల రక్షణ కొరకు, ఆత్మీయ అభివృద్ధికి వాడదాం. అంద్రెయ వలె అందివచ్చిన ప్రతి అవకాశాన్ని ఆశ్చర్యకరుడైన ఆ దేవుని చేతిలో పెడుతూ, ప్రభువు యొక్క గొప్ప ఆశీర్వాదాల్ని మనముందున్న పరిచర్యలో పొందుకుందాం. మన ఎదుర్కొంటున్న పరిస్థితి ఎంత పెద్దదైన, నిరుత్సాహపడక యెహోషువ, కాలేబుల వలె దేవుని గొప్పతనాన్ని గుర్తెరిగి, ప్రార్థనతో, విశ్వాసంతో తెలంగాణలో ఉన్న విద్యార్థి లోకాన్ని స్వాతంత్రించుకుందాం. ప్రభువు అట్టి కృపను మనందరికీ దయచేయును గాక. ఆమెన్!!

– **యు.జోసఫ్**, యన్.టి.పి.సి

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

**"కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును" – ఫిలిప్పీ 4:19**

ప్రియమైన **యు.ఇ.యస్.ఐ–టి.యస్** సభ్యులకు ప్రభుక్రీస్తు నామములో శుభములు.

ప్రపంచములో కోవిడ్–19 పాజిటివ్ కేసులలో మన భారత దేశము మూడవ స్థానానికి వచ్చింది!!! చాలా భయానక పరిస్థితులలో ఉన్నాము. మన ప్రక్కన ఉన్నవారికే పాజిటివ్ వస్తున్నప్పటికీ గొప్ప దేవుడు మనలందరిని కాపాడుతున్న విధానమును బట్టి ఆయనను ఎంతగానో స్తుతిస్తున్నాను (కీర్తనలు 91:7).

కోవిడ్–19 యొక్క ప్రభావము ఎంత అన్నది ఎవరికీ ఇంకా అంతుపట్టడము లేదు. మన సభ్యులలో కూడా చాల మందికి ఉగ్యోగాలు పోతున్నాయి, సగం జీతం వస్తుంది, మరి కొంతమందికి అసలు జీతమే రావడం లేదు, వస్తుందో రాదో తెలియదు. ఇప్పుడిప్పుడే కెరీర్ మొదలుపెట్టే వారికి ఏమిచేయాలో తెలియడం లేదు, చాలా మంది ఊరు వెళ్లిపోవాల్సిన పరిస్థితి. అంత అర్థముగాని పరిస్థితులలోకి వెళ్ళిపోయాం. కానీ గొప్పదేవుడు మన పక్షమున ఉండగా దిగులు చెందవలసిన అవసరంలేదు, ఇశ్రాయేలీయులనే చూస్తే, మోషే చేత నడిపించబడుతున్నపుడు, నలభై సంవత్సరములు ఎవ్వరు ఏ పని చేయకున్నా వారు ఒక్కరోజు కూడా తినడానికి లేకుండా లేరు అన్నది గుర్తు చేసుకుందాం. ప్రతిదినము వారికి మన్నా కురిసినట్లుగా అందరు తిని తృప్తిపొందినట్లుగా చూడగలం. అలాగుననే వాక్యంలో చెప్పబడినట్లు ఆకాశ పక్షులను కూడా గమనిద్దాం, అవి విత్తవు, కోయవు కానీ దేవుడే వాటికి సమకూరుస్తున్నట్లుగా చూస్తున్నాం. ఎంతో ఐశ్వర్యవంతుడైన తండ్రి మనకు ఉన్నాడు అని గుర్తు చేసుకుంటూ ధైర్యముగా ముందుకు సాగుదాం. తగిన సమయంలో మనకు ద్వారము తెరుస్తాడని నిరీక్షణ కలిగి మన ప్రయత్నములు కొనసాగిద్దాం.

**స్తుతించండి:**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతాలు ఇవ్వగలిగిన దాన్ని బట్టి

2. కోవిడ్–19 నుండి యు.ఇ.యస్.ఐ–టి.యస్ ప్రెసిడెంట్ బ్రదర్ సునీల్ కుమార్ గారి కుటుంబాన్ని దేవుడు స్వస్థపరిచిన దాన్ని బట్టి

**ప్రార్థించండి:**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు, తగిన విధముగా అన్ని ఇ.యు, ఇ.జి.యఫ్‌లు స్పందించులాగున

2. కోవిడ్–19 వైరస్ తొందరగా కట్టడి చేయబడులాగున

3. స్టడీ సెంటర్ రెండవ మరియు మూడవ దశ నిర్మాణపు పనులు తగిన సమయంలో మొదలు పెట్టులాగున

ప్రశ్న: ఈ మహమ్మారి రోజులలో, కష్ట సమయములలో కూడా ప్రభువుకు ఇచ్చుట ఎలా?

జవాబు: దేవుడు ఎప్పుడైనా మనము ఇచ్చే ధనాన్ని కాదు కానీ మన హృదయాన్ని, మన స్థితిగతులను చూస్తున్నందున, లేమిలో కూడా ప్రభు పనికి మానక ఇద్దాం.

ఇట్లు

క్రీస్తులో మీ సహోదరుడు



డి.అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| Jun-20 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 4,98,116.00 | Field Staff Salaries | 4,34,087.28 |
| Staff Support | 53,000.00 | Office Staff Salaries | 85,121.43 |
| UESI | 1,61,050.00 | Health Insurance | 47,674.00 |
| SWF | 91,264.61 | Office Rent | 18,350.00 |
| | | Repairs & Maintenance | 13,147.90 |
| | | UESI | 1,86,050.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| **Total** | **8,03,430.61** | **Total** | **8,03,430.61** |

# హృదయ స్పందన



ఇదిగో...! కన్నులెత్తి చూడగానే
కనుచూపుమేరంతా బీడుభూములు
దారి నిండా కాపరి లేని గొర్రెలు
ఇంతలోనే లోకమంతా
విషాదఛాయలు కమ్మేసాయ్

కరోనా కల్లోలం ఎగసిపడే వేళ
జీవితగమ్యం ఎరుగని లోకం
జీవచ్ఛవమై జీవిస్తోంది
ఔషధం దొరకని వ్యాధిగా
స్వస్థతకై ఎదురుచూస్తోంది

హృదిలో ముళ్ళులా గుచ్చే
మరణచ్ఛాయలలో
మరణపు ముళ్ళుని విరిచిన వార్తేగా
వెల్లివిరిసే ఆనందాన్నిచ్చేది

కారుమబ్బుల్లా కమ్మేస్తున్న
నిరాశా పడగల నీడలలో
మృత్యుంజయుని విజయవార్తేగా
హర్షించే వెలుగునిచ్చేది

నిరీక్షణ లేని గొర్రెల రక్షణే
కాపరి హృదయస్పందన
బీడులో మొలిచే పచ్చదనమే
పోషకుని మనఃస్పందన

హృదయభారంతో కాచే కావలికై
కన్నీటికాలువతో విత్తే పనివారికై
రక్షకుని కన్ను ఆశతో ఎదురుచూస్తోంది
సర్వోన్నతుని హృదయం ఘోషిస్తోంది

– ఎస్. ఈశ్వర్, మెహదీపట్నం జోన్

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.